

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

శనివారం 14 ఫిబ్రవరి 2026




## ఏపీఐఐసీ ముసుగులో

# దురాక్రమణలు

**కొరవడిన సమన్వయం.. భవిష్యత్ ప్రమాదకరం**

**నిబంధనలకు లోబడే : జెడ్ఎం ఏపీఐఐసీ**



**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ శాఖల మధ్య కొరవడిన సమన్వయంతో ఎవరికి తోచినట్లు వారు హక్కులు కలిగి ఉన్నట్లు జాతీయ రహదారి వెంబడి కోట్ల రూపాయల విలువైన భూములు ఆక్రమణ చేస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. డివిజన్ పరిధిలోని నక్కలవారి కండ్రిగ రెవెన్యూ పరిధిలోని భూములు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. 16వ నంబర్ జాతీయ రహదారి వెంబడి రియల్టర్లు, వ్యాపారులు కబళిస్తున్నా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారు. జాతీయ రహదారికి ఇరువైపులా ప్రభుత్వ భూములు విస్తరించి ఉన్నాయి. ఇపుడు ఈ ప్రాంతం రియల్టర్లు, వ్యాపారులకు కల్పతరువుగా మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ జరుగుతున్న ఆక్రమణలతో ఈ ప్రాంత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టాలని కొందరు, ఎపిఐఐసి నుంచి దాఖలు పడ్డాయని


మిగతా 2లో


## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం

# గిరి ప్రదక్షిణ మార్గానికి శంకుస్థాపన

**దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో వర్చువల్‌గా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన**

**ఆంధ్రప్రదేశ్‌ను ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నా**

**దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

**22 కిలోమీటర్లు గిరిప్రదక్షిణ మార్గం రోడ్డు పనులను పూర్తి చేసి భక్తులందరికీ అందుబాటులోకి తీసుకొచ్చాం... జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**

**ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గిరి ప్రదక్షిణ మార్గంను ప్రజలకు అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి తెచ్చాం : ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి**

**గిరి ప్రదక్షిణ రోడ్డు మార్గాన్ని పూర్తి చేయడం సంతోషం : చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఈఓ టీ.బాపిరెడ్డి**


5 లో








8 లో


## స్వర్ణరథంపై కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి కటాక్షం

**పెద్ద సంఖ్యలో రథాన్ని లాగిన మహిళలు**

**కర్పూర నిరాజనాలు సమర్పించిన భక్తులు**

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురంలో వెలసిన కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా స్వాములవారు రోజుకొక వాహనంపై కొలువై భక్తులకు దర్శనం భాగ్యం కల్పిస్తున్నారు.

# 23 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

**పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం**

**మాస్ కాపీయింగ్ జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి.. జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఈనెల 23 నుంచి మార్చి 24 తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా జరుగునున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బారాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, డిఆర్వో నరసింహులు, ఆర్ఐఓ రాజశేఖర్ రెడ్డి, జిల్లా విద్యా శాఖ అధికారి కెవి ఎన్ కుమార్, కమిటీ సభ్యులత శుక్రవారం కలెక్టరేట్లో మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 23 నుంచి మార్చి 24 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయని, ఈ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 84పరీక్ష కేంద్రాలలో నిర్వహిస్తామన్నారు. ఇందులో కోడూరు నియోజకవర్గంకు సంబంధించి 7పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, గూడూరు, కోట మండలాల ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి నెల్లూరు జిల్లా విద్యాశాఖ అధికారులను సమన్వయం చేసుకొని పరీక్షలు పగడ్బందిగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులు 30,319 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 30 వేల 696 మొత్తం 61 వేల 15 మంది పరీక్షలు నిర్వహించేందుకు 4ఫ్లయింగ్ స్క్వాడ్, పది సెట్టింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రశ్నాపత్రాలు నిల్వ కోసం 28 స్టోరేజ్ పాయింట్లను ఏర్పాటు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. పాఠశాల విద్యాశాఖ నుంచి నియమించబడిన 302 మంది ఇన్విజిలేటర్లు తప్పకుండా వారికి కేటాయించిన పరీక్ష కేంద్రాలకు హాజరుకావాలని తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని, నిమిషం ఆలస్యమైనా పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు అనుమతి లేదన్నారు. విద్యార్థులు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను, స్మార్ట్ వాచీలు తీసుకురాకూడదని




మిగతా 2లో


# షరతులతో కూడిన యూరియా... రైతులకు పరేషాన్..

**ఇష్టానుసారంగా మన గ్రోమోర్ అధిక ధరలకు విక్రయాలు**

**ప్రైవేట్ డీలర్లకే యూరియా కేటాయింపు**

**యూరియా కావాలంటే డిఎపి, ఇతర వస్తువులు కొనాల్సిందే**

**హుకుం జారీ చేస్తున్న మన గ్రోమోర్ ప్రైవేట్ డీలర్లు**

**అవస్థలో అన్నదాతలు**

**సింగల్ విండో చైర్మన్ పాముూరు శ్రీనివాసులు**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పంటల సాగులో యాజమాన్యానికి అవసరమైన యూరియాను అందించడంలో వ్యవసాయశాఖ అధికారులు అన్నదాతలకు చుక్కలు చూపిస్తున్నారు. ప్రభుత్వం అంతంత మాత్రమే అందిస్తున్న యూరియాను ప్రైవేటు డీలర్లకే కేటాయిస్తూ రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. రైతులకు అండగా నిలిచే వ్యవసాయ మార్కెట్ కమిటీకి యూరియాను సరఫరా చేయడంలో స్థానిక వ్యవసాయ శాఖ అధికారులు వివక్షతను చూపెడుతున్నారు. దీన్ని ఆసరాగా తీసుకుని ప్రైవేట్‌డీలర్లు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. డీఏపీ కొంటేనే యూరియా ఇస్తామంటూ హుకుం జారీ చేస్తున్నారు. అదేగాక అధిక ధరలకు యూరియాని విక్రయించి రైతుల వద్ద దోచుకుంటున్నారు. వ్యవసాయశాఖ అధికారుల తీరుపై స్థానిక సింగల్ విండో చైర్మన్ పాముూరు శ్రీనివాసులు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో రైతుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రైతు శ్రేయస్సు కోసం కొన్ని కోట్లు ఖర్చు పెట్టి పథకాలను అమలు చేస్తుంటే మరి మండలంలో వ్యవసాయాధికారులు ఏమి చేస్తున్నారు? ప్రవైట్‌వ్యక్తులు కోసమా మీరు పనిచేస్తుంది, లేక ప్రజల




మిగతా 2లో

# ఏపీఐఐసీ ముసుగులో దురాక్రమణలు

(మొదటిపేజీ తరువాయి)

మరి కొందరు జాతీయ రహదారి వెంబడి ఆక్రమణలకు దిగుతున్నారు. నక్కలవారి కండ్రిగ రెవెన్యూ పరిధిలో 128.56 ఎకరాల భూమి ఉంది. ఇందులో పెల్లేటి వెంకటకృష్ణారెడ్డి కుటుంబీకులు ఎ120.03సెంట్లు సీలింగ్‌లో ప్రభుత్వానికి దఖలు పరిచినట్లు తెల్సింది. ఈ భూమిని నెలబల్లి రెట్టపల్లి గ్రామానికి చెందిన నిరుపేదలకు పంపిణీ చేయమని 2007లో అప్పటి ఎంఎల్‌ఏ పట్రా ప్రకాశరావు కూడ అధికారులను కోరి ఉన్నారు. ఈ భూముల సిసి నంబర్ 1502, 1930, 1931, 1976, 1977/75లలోని యజమానులు భూ సంస్కరణల చట్టం పరిధిలోకి వచ్చారని డిక్లరెంట్స్‌తో పాటు వారసులు కూడ భూసంస్కరణల ట్రిబ్యునల్‌కు అప్పీలు చేసుకోగా అందులో సర్వేనంబర్ 20/2, 21/1, 22/2లలో ఎ5.27 సెంట్లు, సర్వే నంబర్ 22, 23/1, 23/2, 15, 14/8లలో కలిగి ఉన్న ఎ12.20 సెంట్లు నక్కల కాల్వకండ్రిగ భూములను గ్రిద్దలూరు బలరామి రెడ్డి, ఇతరులకు పెల్లేటి సుబ్బారెడ్డి విక్రయ అగ్రమెంట్ చేసినా ఈ భూములు రిజిస్టర్ కాకాపోవడం గమనార్హం. ఈ భూములపై అప్పటి ఆర్‌డిఓ ట్రిబ్యునల్ ఛైర్మెన్ కూడ కావడంతో 2007లో మొత్తం మిగులు భూమిగా వదిలిన భమూమిని డిక్లరెంట్ వారసులు అప్పీలు చేసుకున్నారని అప్పట్లో మైనర్లుగా ఉన్నామని ప్రస్తుతం తమకు హక్కులు కల్పించమని అప్పీలుకు అర్జీ పెట్టగా వారికి పాత ఫైల్‌ను రెండు సీసీ నంబర్లుగా విభజించి చాక చాక్యంగా 64 ఎకరాలను పట్టా భూమిగా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ పట్టా భూమిలోనే ఎపిఐఐసికి, పారిశ్రామిక వేత్తలకు, పేదలు సాగులో ఉన్న భూమి ఆక్రమణలో ఉన్న భూమి అంతా లెక్కలు వేస్తే ఎంత అవకతవకలు చోటు చేసుకుంది అర్థం అవుతుందని పేర్కొంటున్నారు. ఈ భూముల్లోనే సిపి ఆక్వా పరిశ్రమకు చెందిన భూమి కూడ ఆక్రమణకు గురైనట్లు ఫిర్యాదు ఉంది. ఇక్కడ ఎటువంటి భూమి లేదని 2011 సంవత్సరంలోనే అప్పటి తహసిల్దార్ ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చి ఉన్నారు. ఈ వ్యవహారం ఇక్కడ రెవెన్యూ అధికారులు మారినపుడల్లా రికార్డులు తారుమారు కావడం ప్రస్తుతం తమకు హక్కులు ఉన్నాయంటూ ఆక్రమణకు దిగుతున్నారు. ఇటీవల జరిగిని నెల్లూరు జిల్లా పరిషత్ సమావేశంలో నక్కలవారి కండ్రిగలో తమకు 54 ఎకరాలు భూమి ప్రభుత్వం కేటాయించి ఉన్నట్లు ఎపిఐఐసి జెడ్‌ఎం పేర్కొనడం విశేషం. అయితే ఇక్కడ అంతా కాగితాలపైనే హక్కులు, లెక్కలు కనిపిస్తున్నా ఎవరికీ సరైన పత్రాలు లేవని తెల్సింది. ఎవరికి సత్తా ఉంటే ఆక్రమణకు దిగుతున్నారు. ఎపిఐఐసికి సర్వే నంబర్ 4లోని ఎ11.5సెంట్లు భూమి ఉండగా అందులో ఎపిఐఐసికి 8 ఎకరాలు, జాతీయ రహదారి నిర్మాణం ఎ2.5సెంట్లు మిగిలింది పట్టా భూమిగా చూపినట్లు తెల్సింది. అయితే ఇందులోని భూమి తమదే అంటూ కొందరు స్కెచ్ పొంది దీనినే రీ-సర్వే సమయంలో చూపి తమ పేరుతో రాయించుకున్నట్లు తెల్సింది. గతంలోనూ ఈ భూమి తమదే అని ఓ పారిశ్రామికవేత్త విఫయత్నం చేసి వదులుకున్నారు. దీనికే ఇపుడు మరొకరి పేరుతో దీన్ని రికార్డులు మార్పు చేసి సాదా బైనమా చేయించుకుని ఉన్నట్లు తెల్సింది. ఈ విషయంపై ప్రత్యేకాధికారులను నియమించి ఈ రెవెన్యూలో ఎంత భూమి సీలింగ్‌లో ప్రభుత్వానికి దఖలు పడింది పేదలకు ఎంత పంపిణీ చేశారు..ఎపిఐఐసికి ఎంత కేటాయించారు. చూడాల్సి ఉంది. అయితే ఇదే సమయంలో ఈ రెవెన్యూలో పట్టాదారులంటూ (ఆక్రమణ దారు) వరద నీళ్లకు అడ్డుగా భూమిని మట్టి తోలి ఎత్తు చేస్తున్నా ఎందుకు ఏమి అని అడిగే నాధుడు కరువైనారు. ముత్యాలపాడు చెరువు ఎఫ్‌టిఎల్(ఫుల్ ట్యాంక్ లెవల్) పరిధిలోనే ఆక్రమణలు జరుగుతున్నాయి. దీనికితోడు ఈ చెరువుకు వచ్చే వరద ప్రవాహ మార్గాలు అన్నీ పూడ్చి వేస్తుండడంతో పై గ్రామాలతోపాటు జాతీయ రహదారికి ప్రమాదం తప్పదని నీటుపారుదల నిపుణులు పేర్కొంటున్నారు. ఈ భూముల్లో పేదలు సాగుకు దిగారంటే మాత్రం ఆగమేఘాల మీద అక్కడ అధికారులు వాలి పోయి ఇబ్బందులకు గురి చేయడమే కాకుండా కేసులు బనాయిస్తామని బెదిరిస్తారు. అదే ప్రస్తుతం ఇక్కడ ఎవరెవరో హక్కులు ఉన్నాయంటూ భూముల్లోకి దిగి మట్టి తోలుతూ చెరువు పూడ్చివేస్తున్న రెవెన్యూ, ఇరిగేషన్, స్తానిక సంస్థల అధికారులు ఎవ్వరూ పట్టించుకోక పోవడం విశేషం. దీనిపై ఎపిఐఐసి జెడ్‌ఎం శివకుమార్‌ను వివరణ కోరగా ప్రభుత్వం నుంచి తమకు 54 ఎకరాల భూమి కేటాయించి ఉన్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ముగ్గురు పారిశ్రామికవేత్తలకు దాదాపు 30 ఎకరాలు కేటాయించినట్లు తెలిపారు. ఆన్‌లైన్‌లో వచ్చిన దరఖాస్తులు ప్రభుత్వానికి పంపిన తర్వాత నిర్ణయం తీసుకోవడం జరుగతుందన్నారు. తాము భూములు కేటాయించినా నీటి పారుదల వ్యవస్థలకు, కాలుష్య నియంత్రణ మండలి, స్థానిక సంస్థల అనుమతి అనంతరమే అక్కడ పనులు చేయాల్సి ఉంటుందని తెలిపారు.

## షరతులతో కూడిన యూరియా... రైతులకు పరేషాన్..

(మొదటిపేజీ తరువాయి)




కోసమా? అని ప్రశ్నించారు. జిల్లా స్థాయి అధికారులు రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి ఒక్కరికి సకాలం యూరియా ల అందిస్తున్నామని చెబుతున్నార న్నారు. మండలంలో ప్రైవేట్ డీలర్లు ఇష్టానుసారంగా ధరలు కేటాయించి రైతులను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని దీనిలో భాగంగా మన గ్రోమోర్ డీలర్లు డీఏపీ కొంటేనే యూరియా ఇస్తామంటూ రైతులు చేత విక్రయాలను చేపడుతున్నారు. విధంగా ప్రైవేటు డీలర్లకు అందుతున్న యూరియా ముందస్తు తమ కావాల్సిన వారికి ఫోన్లు ద్వారా యూరియాని సరఫరా చేస్తున్నారని, యూరియా కావల సిన రైతులకు మాత్రం ఉండి చేయి చూపిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వర దేవి ఆలయ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**కోట, మేజర్‌న్యూస్:** కోటలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో గురువారం





రాత్రి నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఘనంగా జరిగింది. ఆలయ సమన్వయకర్తగా భోగనాథం విజయ్‌భాస్కర్, గౌరవ సలహాదారుగా దర్శి వెంకటరమణయ్య, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులుగా గునుపూడి ఆనందరావు, సొల్లేటి వెంకట భాస్కర్, అధ్యక్షులుగా విశ్వ నాథం నాగరాజు ఎన్నికయ్యారు. గ్రామంలోని శ్రీపొట్టి శ్రీరాములు, జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించా రు.సందర్భంగా కన్యకా పరమేశ్వరి చిత్రపటంతో గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్నమూరి శ్రీనివాసులు, తన్నీరు శ్రీనివాసులు, నున్నాలక్ష్మీనారాయణ, ఓలేటి సత్యనారాయణ, పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ సేవలను భక్తులు సద్వినియోగం చేసుకోవాలి

**కాణిపాకం ఆలయ ఈఓ పెంచల కిషోర్, ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ వి.సురేంద్ర బాబు**

**ఐరాల, మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానంలో భక్తులు సౌకర్యార్థం ప్రతిరోజు నిర్వహించే స్వామి వారి దర్శనం, సేవలు, ప్రసాధములు, వసతి గదులు తదితర సేవలు, వసతులు భక్తులకు సందుబాటులో ఉన్నాయని, ఈఅవకాశాన్ని పలువురుభక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఈవో పెంచల కిషోర్, ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మెన్ వి.సురేంద్ర బాబులు పేర్కొన్నారు. పలువురు భక్తులు అధికారిక వెబ్ సైట్‌ను భక్తులు సందర్శించాలని వారు కోరారు.అదేవిధంగా ఆన్లైన్ అండ్ వాట్సాప్ నెంబరు 9552300009 ద్వారా దర్శనం టికెట్లు, ఆర్జిత సేవలు, ప్రసాదములు, వసతి బుకింగ్ చేసుకొనే వెసులుబాటు భక్తులకు కల్పించామని అన్నారు. కావున ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకున్న భక్తులకు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఈవో కె.పెంచల కిషోర్, ఆలయ ట్రస్టు బోర్డు ఛైర్మెన్ వి.సురేంద్ర బాబులు విజ్ఞప్తి చేశారు.

## 23 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. మాల్ ప్రాక్టీస్ మాస్కాపింగ్ పాల్గొన్న సెంటర్స్ పై ఆ యాజమాన్యంపై సిఎస్, డిఓ ఇన్విజిలేటర్లపై చట్టబద్ధమైన చర్యలు ఉంటాయన్నారు. ఫిర్యాదుల కొరకు ఇతర సమాచారం కొరకు ఆర్‌ఐఓ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 0877 237200 ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల దగ్గరలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలన్నారు. పరీక్ష సమయంలో విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, అలాగే బందోబస్తు ఏర్పాటు, ప్రతి పరీక్షా కేంద్రం దగ్గర వైద్య సిబ్బందితో ఫస్ట్ ఎయిడ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, త్రాగునీరు, టాయిలెట్స్ మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. పరీక్ష కేంద్రంలో సీటింగ్ అరేంజ్మెంట్స్ ఏర్పాటు తో పాటు, ఎం ఈఓలు అన్ని పరీక్ష కేంద్రంలో తనిఖీ చేయాలన్నారు. విధులు కేటాయించిన తహసిల్దార్ పరీక్షా కేంద్రాలలో మౌలిక సదుపాయాలు ఉండేలా చూసుకోవాలని అన్నారు. పరీక్షలకు విద్యార్థులు సకాలంలో చేరే విధంగా ఆర్టీసీ వారు చర్యలు తీసుకోవాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, డిఇసి నుండి జీవి ప్రభాకర్ రెడ్డి, రెడ్డి రామరాజు, రవి పాల్గొన్నారు.

## కపిలేశ్వరాలయంలో ఫిబ్రవరి 15న మహాశివరాత్రి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతిలోని కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఫిబ్రవరి15వ తేదీ ఆదివారం మహాశివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువపందిళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం తెల్లవారు జామున 2.30 గంటల నుండి 4.30 గంటల వరకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు రథోత్సవం(భోగితేరు), ఉదయం 11నుండి 12 గంట ల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 6 నుండి రాత్రి 10 గంటల వరకు విశేషమైన నందివాహనసేవ జరుగనున్నాయి. ఉద యం 6 నుండి మధ్యాహ్నం 2వరకు, సాయంత్రం 4.30 నుండి రాత్రి 12 గంటల వరకు భక్తులకు సర్వదర్శనం కల్పిస్తారు. ఫిబ్రవరి 16వ తేదీ తెల్లవారుజామున 12 నుండి ఉదయం 4గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహిస్తారు.

### 16న శివపార్వతుల కల్యాణం



కామాక్షి సమేత కపిలేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి మరు సటి రోజైన సోమవారం శివ పార్వతుల కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగ నుంది. సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు ఆర్జితసేవగా ఈ కల్యాణోత్సవా న్ని నిర్వహిస్తారు. గృహస్తులు (ఇద్దరు) అప్పటికప్పుడు రూ.500 చెల్లించి టికెట్ కొనుగోలు చేసి కల్యాణోత్స వంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు.

## తిరుపతి అభివృద్ధికి సహకరించండి : పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే ఆరణి వినతి

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు చేయూత నివ్వాలని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వినతిపత్రం శుక్రవారం అందిం చారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా నగరం విస్తరించిందని కావున మౌళిక సదుపాయాలు జనాభాకు తగ్గట్టు మెరుగుపరచాల్సిన అవసరం ఉందని పవన్‌కళ్యాణ్‌కు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వివరించారు. మున్సిపల్‌కార్పోరేషన్ పరిపాలన భవనం(సిటీ ఆపరే షన్ సెంటర్ భవనం) పనులు గత ప్రభుత్వ నిర్వాకంతో నిలిచిపోయా యని దీన్ని పూర్తి చేసేందుకు యాభై కోట్ల రూపాయలు మంజూరు చేయించాలని పవన్ కళ్యాణ్‌ను ఎమ్మెల్యే కోరారు. అలాగే ఆర్టీసి సెంట్రల్ బస్టేషన్ స్థానంలో ఈపిసి విధానంలో ఇంటర్ మోడల్ స్టేషన్ నిర్మాణానికి సహకరించాలని ఆయన పవన్‌కళ్యాణ్‌ను కోరారు. నగరంలో ముప్పయ్ ఏళ్ళక ముందు నిర్మించిన అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ నిత్యం లీకేజీలతో మురుగునీరు రోడ్లపై ప్రవహించే పరిస్థితి నెలకొందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. జనభా పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని అమృత్2.0 పథకం కింద నూతన యూజిడి వ్యవస్థ కోసం 284 కేంద్రంతో చర్చించి నిధులు ఇప్పించాల ని పవన్ కళ్యాణ్‌ను ఎమ్మెల్యే కోరారు. తిరుపతి కార్పోరేషన్‌లో తాగునీటి సరఫరా నెట్వర్క్, నిల్వ సామర్థ్యాల బలోపేతానికి ఎనభై ఆరు కోట్ల రూపాయ లు మంజూరు చేయించాల ని కోరారు. అలాగే కార్పోరే షన్‌లో సమగ్ర వర్షపు నీటి డ్రైనేజీ వ్యవస్థ కోసం 101 కోట్లు ముంజూరు చేయించాలని, తిరుపతి నగరంలో కేవలం టిటిడికి చెందిన జూనియర్, డిగ్రీకాలేజీలు మాత్రమే ఉన్నాయని పవన్‌కళ్యాణ్ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్ళారు. కాబట్టి పేద, మధ్యతరగతి విద్యార్థులను ఉపయోగపడేలా జూనియర్, డిగ్రీ కాలేజీలు ప్రభుత్వం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. తిరుపతి అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు తెలిపారు.



## తీరప్రాంత గ్రామాల సమస్యలు పరిష్కారం కోసం వినతి

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తిరుపతిలో శుక్రవారం నిర్వహించిన జనతావారిధి కార్యక్రమంలో చిట్టమూరు మండలం తీరప్రాంత గ్రామాల సమస్యలపై ఆ పార్టీ నాయకులు అంజూరు అంకయ్య, ఎల్లసిరి వెంకటేశ్వర్లు గౌడ్‌లు శుక్రవారం వినతి పత్రాన్ని సమర్పించారు.



ప్రతి సోమ, శుక్రవారాలలో రాయలసీమ జోనల్ స్థాయిలో జనతా వారిధి కార్యక్రమాన్ని శుక్రవారం ఆ పార్టీ సీనియర్ నాయకులు, తితిదే బోర్డుసభ్యులు భాను ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. చిట్టమూరు మండలంలోని ఎల్లూరు, బురదగాలి కుమ్మరిపాలెం తీర ప్రాంత గ్రామాలు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న తాగునీరు, రోడ్డు సమస్యకు శాశ్వతపరిష్కారం చూపాలని ఆ పార్టీ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## పంచాయితీ తీర్మానం చేసిన స్థలంలో నిర్మాణాలను ఆపండి

### ఉపసర్పంచ్ పుచ్చలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** చిట్టమూరు మండలం మెట్టు పుచ్చలపల్లి పరంధామి రెడ్డి ఉన్నత



పాఠశాలకు 2022వ సంవత్సరంలో పంచాయితీ తీర్మానంచేసి కేటాయించిన స్థలంలో ప్రస్తుతం చేపడుతున్న నిర్మాణాలను ఆపాలని స్థానిక పంచాయితీ ఉప సర్పంచ్ పుచ్చలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి శుక్రవారం ఎంపీడీఓ ఉమామహేశ్వరరావుకు వినతి పత్రాన్ని సమర్పించారు. ఆ మేరకు విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. సర్వే నంబర్ 63/1లోని స్థలాన్ని పాఠశాలకు కేటాయిస్తూ 2022లో తీర్మానంచేశామని ఆ స్థలంలో శుక్రవారం నిర్మాణాలు చేపడుతుండడంపై మండల అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. గత కొద్ది రోజుల క్రితం ఈ స్థలంలో నిర్మాణాలు చేపట్టడంపై తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్,సూళ్లూరుపేట ఆర్డిఓ కిరణ్మయిలకు సమాచారం ఇవ్వడంతో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను విచారించి స్థలంలో ఎవరూ ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని ఆదేశించారని, శుక్రవారం మళ్లీ నిర్మాణాలు చేపట్టడంపై ఫిర్యాదు చేసినట్లు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈస్థల వివాదంపై ఇప్పటికే కోర్టును ఆశ్రయించిన ఇరువురు కోర్టుపరిధిలో ఉన్నందున నిర్మాణాలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పలు సమస్యల పరిష్కారానికి గ్రామసభ నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శిని పలుమార్లు కోరినా గ్రామసభను నిర్వహించకపోవడంపై ఎంపీడీఓదృష్టికి తీసుకుపోగా గ్రామసభ నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు ఇచ్చినట్లు కూడా తెలిపారు.

## అన్నదాత సంక్షేమానికి ప్రభుత్వ అండ

**కుప్పం,మేజర్‌న్యూస్:** రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా పంపిణీ చేస్తున్నామని, అన్నదాత సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉందని రెస్కో డైరెక్టర్ జేఎంసి మురళీ తెలిపారు. కుప్పం మండల పరిధిలోని మంకల దొడ్డి పంచాయితీలో రైతులకుయూరియా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.



యూరియా కోసం యాప్‌లో ఏ విధంగా బుకింగ్ చేసుకోవాలో రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలని, పూవి, కనకరాజులు, మురుగన్, స్థానిక పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భర్త మృతి.. భార్యకు తీవ్ర గాయాలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో భర్త మృతి భార్యకు తీవ్ర గాయాలైన ఘటన





నాయుడుపేట పూతలపట్టు 71వ జాతీయ రహదారి మండలంలోని గుర్రపు తోట వద్ద చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు మండలంలోని ఏడపూడి గ్రామానికి చెందిన గోపి మేనకూరు ప్రాంతానికి చెందిన శైలజాను వివాహం చేసుకున్నాడు. కొన్ని కారణాల వల్ల గోపి శైలజా ఎడపూడి గ్రామం నుండి వలస వెళ్లి మేనకూరులో నివాసం ఉంటున్నారు. ఈ క్రమంలో ద్విచక్ర వాహనంలో భార్య భర్తలు ఇద్దరు మండలంలోని కొత్తూరు గిరిజన కాలనీలో బంధువుల ఇంటికి విచ్చేసారు. తిరుగు ప్రయాణంలో గుర్రపుతోట వద్ద గుర్తు తెలియని వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీ కొంది. సమాచారం అందుకున్న ఎస్ఐ దారం ఆదిలక్ష్మి ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరశీలించారు. ఈ ప్రమాదంలో భర్త గోపి అక్కడికక్కడే మృతి చెందాడు. భార్య శైలజాకు తీవ్ర గాయాలు కావడంతో తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. మృత దేహాన్ని నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. దంపతులకు ఇద్దరు పిల్లలు కలరు.

## పోషకాహార లోపాల నివారణకు ప్రత్యేక శిక్షణ

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో పోషకాహార లోపాల నివారణకు మరింత బలోపేత చర్యల్లో భాగంగా ఫుడ్ ఫోర్టిఫికేషన్‌పై ప్రత్యేక శిక్షణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విజయ వాహిని చారిటబుల్ ప్రోగ్రాంఅసోసియేట్ జి.పద్మశ్రీ పోర్టిఫైడ్ బియ్యం, పోర్టిఫైడ్ నూనె అయోడైజ్డ్ ఉప్పు, పోర్టిఫైడ్ పాలు, గోధుమ పిండి వంటి పుష్టికరించిన వచ్చిన ఆహార పదార్థాల వినియోగం నిల్వ విధానం పంపిణీ విధానం గురించి వివరించారు. వీటిలో ఐరన్ పోలిక్యాసిడ్ విటమిన్లు ఖనిజ లవణాలు వంటి అవసరమైన పోషకాలు సమృద్ధిగా ఉండటం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. అలాగే ప్లస్ ఎఫ్ లోగో గుర్తింపు ద్వారా నాణ్యమైన పోర్టిఫైడ్ ఆహారాన్ని ఎలా గుర్తించాలి. ప్రభుత్వ సరఫరా వ్యవస్థలో వాటి ప్రాముఖ్యత ఏమిటి అనే అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి సిడిపిఓ మెహబూబీ ప్రత్యేకంగా గర్భిణీ మహిళలు బాలింతలు చిన్నపిల్లల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత పోషక లోప వ్యాధుల నివారణలో పోర్టిఫైడ్ ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని తెలియజేశారు. సరైన పోషక ఆహారం అందించే




శారీరక మానసిక వృద్ధి మెరుగుపడుతుందని, భవిష్యత్తు తరాలు ఆరోగ్యవంతంగా ఎదుగుతారని వివరించారు. నాణ్యమైన పోషకాహారం అందించేందుకు ఈ శిక్షణ ఎంతగానో ఉపయోగపడుతుందని ఎసిడిపిఓ డి.శారదాంబ పేర్కొన్నారు. గూడూరు ప్రాజెక్టు పరిధిలో ఉన్న మండలాలలో గూడూరు అర్బన్, గూడూరు రూరల్ చిల్లకూరు మండలాల్లో అంగన్వాడి హెల్పర్లకు ఈ శిక్షణ పొందడంలో ఆయా సూపర్వైజర్లు ప్రధాన పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుజన, అంగన్‌వాడి కార్యకర్తలు, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలను అభివృద్ధి దశలో పయనింప చేస్తాం :కిషోర్ గౌడు



**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని జడ్పి ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మండల టీడీపీ అధ్యక్షులు బీఎం కిషోర్ గౌడు అన్నారు ఉన్నత పాఠశాల ఆవరణలో పలు అభివృధి పనులకు పూజా కార్యక్రమాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాఠశాలఅభివృద్ధి కోసం ప్రభుత్వం గతంలో దృష్టిసారించకపోవడం శాపంగా మారిందని నేడు పాఠశాల అభివృద్ధి కొరకు చొరవ చూపి,పాఠశాల అభివృద్ధి కోసం ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ఈ ప్రణాళికలు పూర్తి అయినందు వలన పాఠశాల ఎదుట కల స్థలంలో రూ.50 లక్షలు వ్యయంతో 8 గదుల నిర్మాణంకు శుక్రవారం శంకుస్థాపన చేశామని ఈ నిర్మాణపు పనులను రెండు రోజుల్లో ప్రారంభం చేపట్టనున్నామని తెలిపారు. చెకపోస్ట్ కూడలి యందు త్వరలో ప్రయాణికుల రద్దీ పరిష్కారం కోసం పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి చొరవతో బస్ షెల్టర్ నిర్మాణంకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఈ దుకాణాల ద్వారా వచ్చే ఆదాయాన్ని పాఠశాల అభివృద్ధికే వినియోగిస్తామని ఆయన స్పష్టం చేశారు. భూమి పూజ సందర్భంగా పాఠశాల సమస్యలపై పరిష్కరించమని బాలుర పాఠశాల హెచ్ఎం మనోరంజనీ కిషోర్‌గౌడు దృష్టికి తీసుకొచ్చారు. త్వరలో పాటశాల సమస్యకు ముగింపు పలుకుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఇఇపిఆర్ విద్యసాగర్, బైరెడ్డిపల్లి ఇంజనీరింగ్ అసిస్టెంట్ బాలచంద్ర, పలమనేరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు భువనచంద్ర గౌడు, పాఠశాల చైర్మన్ మణికంత, వైస్ ఛైర్మన్ కస్థురమ్మ, విజయ్, టీడీపీ నాయకులు విల్వనాథ్, అరుణ్ గౌడు, ప్రభాకర్‌రెడ్డి ప్రధానోపాధ్యాయురాలు మనోరజనీ పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ అంతరాయం

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** రెండో శనివారం కావున 220కేవీ పలమనేరు విద్యుత్ సబ్‌స్టేషను, 33కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు కారణంగా బైరెడ్డిపల్లి మండలంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ అంతరాయము ఉండునని తరువాత యాదావిధిగా సరఫరా కొనసాగునని కావున ప్రజలు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.


**నాయుడుపేట పురపాలకసంఘము**

**బహిరంగ వేలము ప్రకటన**

**ఆర్.ఓ.సి.నెం. 227/2022/A1** **తేది: 13-02-2026**

నాయుడుపేట పురపాలక సంఘమునకు సంబంధించి ఈ క్రింద కనబరచిన మునిసిపల్ పరిధిలోని మార్కెట్ లీజులను 1 సంవత్సర కాలమునకు అనగా 01-04-2026 నుండి 31-03-2027 వరకు దినసరి రుసుములు వసూలు చేసుకొను హక్కు మరియు ఈ క్రింద కనబరచిన షాపింగ్ కాంప్లెక్స్‌లోని రూములను తేది 20-02-2026 శుక్రవారం ఉదయం 11:00 గంటలకు నాయుడుపేట పురపాలక సంఘ కార్యాలయ ఆవరణములో బహిరంగ వేలము వేయబడును. వేలము పాటలో పాల్గొనదలచినవారు గెజిట్ నోటిఫికేషన్ లోని నియమ నిబంధనల మేరకు ఈ క్రింది ప్రకారము ధరావత్తు చెల్లించి సాల్వెన్సీ సమర్పించి పాటలో పాల్గొన వలెను. పాటలో నిలిచిన వారి పాటను ఖాయపరచుచూ కౌన్సిల్ వారి ఆమోదము పొందిన తదుపరి ఉత్తర్వులు ఇవ్వబడును.

| వ.నెం. | లీజు వివరములు | ధరావత్తు | సాల్వెన్సీ సర్టిఫికేటు |
|---|---|---|---|
| 1. | నాయుడుపేట పురపాలకసంఘమునకు సంబంధించిన చదలవాడ వెంకట సుబ్బమ్మ కూరగాయల మార్కెట్టు మరియు లోపల 26 షాపు రూములు పురపాలక పరిధిలోని రోడ్డు మార్జిన్లో కూరగాయలు అమ్ముకొను వారి వద్దనుండి దినసరి ఫీజు వసూలు చేసుకొను హక్కు | రూ.5,00,000/- | రూ.10,00,000/- |
| 2. | సంత్రి మార్కెట్ - తోపుడు బండ్లపై, తలపై కూరగాయల గంపలలో కూరగాయలు అమ్ముకొను వారి వద్ద నుండి దినసరి ఫీజు వసూలు చేసుకొను హక్కు మరియు నాయుడుపేట పురపాలకసంఘ పరిధిలోని బస్టాండు వద్ద ప్రయివేటు బస్సులు, ఆటోలు, లారీలు, వారి వద్ద నుండి దినసరి రుసుము వసూలు చేసుకొనే హక్కు | రూ.2,00,000/- | రూ.5,00,000/- |
| 3. | నాయుడుపేట పురపాలకసంఘమునకు సంబంధించిన చేపలు/మాంసము మార్కెట్టునందు మరియు పురపాలకసంఘ పరిధిలోని రోడ్డు మార్జిన్ లతో చేపలు/మాంసము అమ్ముకొనే వారివద్ద నుండి దినసరి రుసుము వసూలు చేసుకొనే హక్కు | రూ.3,00,000/- | రూ.5,00,000/- |
| 4. | నాయుడుపేట పురపాలకసంఘమునకు సంబంధించిన డిస్‌ప్లే (ప్రకటన బోర్డులు) బోర్డులు లీజుకు ఇచ్చి వారి వద్దనుండి రుసుములు వసూలు చేసుకొను హక్కు | రూ.15,000/- | రూ.50,000/- |

| వ.నెం. | షాపింగ్ కాంప్లెక్స్ | షాపు రూము నెం. | ధరావత్తు | సాల్వెన్సీ సర్టిఫికేటు |
|---|---|---|---|---|
| 1. | చదలవాడ కృష్ణమూర్తి షాపింగ్ కాంప్లెక్స్ లీజు కాలము తేది: 1.04.2026 నుండి 31.03.2029 వరకు | షాపు నెం.7 మాత్రమే | 1,00,000/- | 3,00,000/- |

మార్కెట్స్ లీజుల వేలం పాటలో హెచ్చు పాటదారుడు హెచ్చు పాట మొత్తము + GST 18% కలిపి మొత్తము ఒకే దఫా 7 రోజులలో చెల్లించలెను. అట్లు చెల్లించని యెడల వేలము డిపాజిట్టు వాపసు ఇవ్వబడదు. మరియు తిరిగి వేలము వేయబడును. మిగిలిన వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

కమీషనరు/-

**నాయుడుపేట పురపాలక సంఘము**

## ఈట్ స్ట్రీట్ పనులు పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయం ఎదురుగా అచ్యుత దేవరాయ మార్గంలో ఏర్పాటు చేస్తున్న ఈట్ స్ట్రీట్ పనులను శుక్రవారం ఉదయం అధికారులతో కలసి కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. ఈట్ స్ట్రీట్ ప్లాన్, వాహనాల పార్కింగ్ తదితర వాటిని అధికారులు కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సుమారు కోటి రూపాయల భారత ప్రభుత్వ నిధులతో 12 కంటైనర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందులో నీటి కొళాయి, షింక్, విద్యుత్ సౌకర్యం ఉంటుందని తెలిపారు. వాహనాలు పార్క్ చేసుకునేందుకు పార్కింగ్ స్థలం, పిల్లలు ఆడుకునేందుకు ప్లే జోన్, వాటర్ ఫౌంటైన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. నగరంలోని ప్రజలకు నాణ్యమైన ఆహార పదార్థాలు అందుబాటులోకి తెచ్చేందుకు ఈట్ స్ట్రీట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పనులను వేగంగా పూర్తి చేసి, ఈట్ స్ట్రీట్ లోని షాపులను బహిరంగ వేలం ద్వారా కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, డి.ఈ.వెంకట ప్రసాద్, తదితరులు ఉన్నారు.



### క్యాన్సర్ చికిత్సలో ఇమ్యునోథెరపీ వినియోగంపై...

## లోక్‌సభలో ఎంపీ గురుమూర్తి ప్రశ్న

**తిరుపతి, రెవెన్యూ, మేజర్‌న్యూస్:** దేశంలో రోజురోజుకీ క్యాన్సర్ మహమ్మారి పెరుగుతున్న నేపథ్యంలో క్యాన్సర్ చికిత్సలో ఇమ్యునోథెరపీ వినియోగంపై తిరుపతి లోక్‌సభ సభ్యులు మద్దిల గురుమూర్తి శుక్రవారం పార్లమెంట్‌లో కీలకమైన ప్రశ్నను లేవనెత్తారు. ప్రభుత్వ ఆమోదిత వైద్య మార్గదర్శకాల ప్రకారం ఇమ్యునోథెరపీకి అనుమతి ఉందా, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ చికిత్స అందుబాటులో ఉందా, అలాగే దీనికి సంబంధించిన ప్రోటోకాల్స్, రోగుల అర్హత ప్రమాణాలు, పర్యవేక్షణ వ్యవస్థల వివరాలు ఏమిటి అనే



అంశాలపై ఆయన కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖను ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాపరావు జాదవ్ లోక్ సభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తున్న ఇండియన్ కౌన్సిల్ అఫ్ మెడికల్ రీసెర్చ్ ఊపిరితిత్తుల క్యాన్సర్ చికిత్స, పాలియేటివ్ కేర్‌కు సంబంధించి శాస్త్రీయ పరిశోధనలు, క్లినికల్ ట్రయల్స్, నిపుణుల అధ్యయనాలు, అంతర్జాతీయ ప్రమాణాలను ఆధారంగా చేసుకుని జాతీయ స్థాయి మార్గదర్శకాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ మార్గదర్శకాలు క్యాన్సర్ నిర్ధారణ, చికిత్స, ఉపశమన సంరక్షణకు ప్రామాణికమైన, శాస్త్రీయ విధానాన్ని నిర్దేశిస్తాయని తెలిపారు. దేశవ్యాప్తంగా చికిత్సలో ఏకరీతిని తీసుకురావడం, నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యమని వెల్లడించారు. మొత్తం 15 సిఫారసులతో రూపొందించిన ఈ మార్గదర్శకాలలో అనుకూల రోగులలో కీమోథెరపీ మాత్రమే ఇవ్వడం కంటే ఇమ్యునోథెరపీని మాత్రమే లేదా ఇతర ఔషధాలతో కలిపి ఇవ్వడం మెరుగైన ఫలితాలను ఇస్తుందని సూచించినట్లు మంత్రి తెలిపారు. అవసరమైన మౌలిక వసతులు, శిక్షణ పొందిన వైద్య నిపుణులు, ఆమోదిత ఔషధాలు అందుబాటులో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ తృతీయ శ్రేణి ఆసుపత్రుల్లో ఇమ్యునోథెరపీ సేవలు అందిస్తున్నట్లు కేంద్రం పేర్కొంది. రోగుల అర్హత ప్రమాణాలు, చికిత్స విధానాలు, దుష్ప్రభావాల పర్యవేక్షణ విధానం ఫలితాల సమీక్షకు సంబంధించిన విధివిధానాలు జాతీయ స్థాయి ఊపిరితిత్తుల క్యాన్సర్ సాక్ష్యాధార మార్గదర్శకాలలో స్పష్టంగా పొందుపరచినట్లు వెల్లడించారు. లోక్‌సభలో ఈ అంశాన్ని ప్రస్తావించిన ఎంపీ గురుమూర్తి, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల చికిత్సలో ఆధునిక వైద్య పద్ధతులు సామాన్యులకు అందుబాటులోకి రావాలని, ముఖ్యంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఈ చికిత్స మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

## అసాంఘిక కార్యక్రమాలకు నిలయం నెక్కుంది స్కూల్ ఆవరణం!

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని నెక్కుంది పంచాయితీ, నెక్కుంది గ్రామం లో ఉన్న ప్రాథమిక పాఠశాల రోడ్డుకు ఆనుకొని ఉంటుంది. ఈ రోడ్డు బత్తలాపురం, ఇటిక నెల్లూరు, అల్సాపురం, కొత్తూరు వైపు వెళ్తుంది. ప్రాథమిక పాఠశాల హాల్, స్కూల్, సచివాలయ పరిసర ప్రాంతాలలో రాత్రి అయిందంటే మందు బాబులు గుంపులు గుంపులుగా కూర్చొని మందు తాగుతూ గొడవలు పడుతుం టారని, ఈ స్కూల్ పక్క రోడ్డు నుండి వెళ్లాలంటేనే భయభ్రాంతులకు గురవుతున్నామని బత్తలపురము ,ఇటిక నెల్లూరు, కొత్తూరు అలసా పురంకు వెళ్లే వాహన చోదకులు, మహిళలు శుక్రవారం మేజర్‌న్యూస్‌కు తెలిపారు. ఇక్కడ రోడ్డు ప్రక్కనున్న స్కూలుకు, సచివాలయానికి ప్రహరీ గోడ లేకపోవడం, ఖాళీ ప్లేస్ ఉండడంతో మందుబాబులు రాత్రి అయిందంటే గుంపులు గుంపులుగా కూర్చుని వారి పని వారు






కానించకపోతున్నారని గ్రామస్తులు, అటుగా వెళ్లే వాహన చోధకులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి స్కూలుకు, సచివాలయానికి ప్రహరీ గోడ, గేట్లు ఏర్పాటు చేయాలని, స్కూల్ ఆవరణంలో సచివాలయ ఆవరణంలో మందు తాగుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ విషయమై నెక్కుంది సచివాలయ మహిళ పోలీస్ ను వివరణ కోరగా స్కూల్ పరిసర ప్రాంతాలలో సచివాలయ పరిసర ప్రాంతాలలో గతంలో మందుబాబులు రాత్రి అయిందంటే మందు తాగుతూ ఉండేవాళ్ళని ఇప్పుడు కొంచెం తగ్గిందని ఈ విషయాన్ని గతంలోనే మేము కూడా సిఐ దృష్టికి తీసుకువెళ్లామని అన్నారు.

## ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తాం : పనబాక లక్ష్మి

**తిరుపతి, మేజర్ న్యూస్:** ప్రజలు అర్జీల రూపంలో ఇచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షురాలు పనబాక లక్ష్మి తెలిపారు. మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ స్వగృహం వద్ద శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో సుగుణమ్మ, పనబాక లక్ష్మీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నగరంలోని పలు డివిజన్లకు చెందిన ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో అందజేశారు.



మొత్తం 44 అర్జీలు వచ్చాయని సుగుణమ్మ పేర్కొన్నారు. అర్జీలలో ఇళ్ల స్థలాల కోసం పెన్షన్ల మంజూరు కొత్త రేషన్ కార్డులు ల సమస్యలతో పాటు మరిన్ని స్థానిక సమస్యలను అర్జీల రూపంలో విన్నవించారు. ఈ సందర్భంగా పనపాక లక్ష్మి, నియోజకవర్గ ఇన్చార్జ్ మన్నూరు సుగుణమ్మ లు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ప్రజా దర్బార్ ను ప్రతివారం నిర్వహిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఇప్పటికే ప్రజలకు ఇచ్చిన హామీలలో 98 శాతం నెరవేర్చడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, రాష్ట్ర కార్యదర్శులు సూర సుధాకర్ రెడ్డి, బుల్లెట్ రమణ, దంపూరి భాస్కర్ యాదవ్, టిడిపి నగర అధ్యక్షులు వట్టి కుంట చిన్నబాబు, రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, టిడిపి తిరుపతి పార్లమెంట్ మాజీ అధికార ప్రతినిధి మునిశేఖర్ రాయల్, రేవతి హేమావతి సూర్య కుమారి సుజాతమ్మ సుబ్రహ్మణ్యం జుబేదా రామ్మూర్తి రాయల్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పన్ను ఎగవేత నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**




**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** జిల్లా స్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి, పన్ను ఎగవేత నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు..శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరము నందు జిల్లా కలెక్టర్ డిఆర్ఓ నరసింహులు, జాయింట్ కమిషనర్ కమర్షియల్ టాక్సెస్ జీఎస్టీ, చిత్తూరు డివిజన్, ఏ. రవీంద్రనాథ్ రెడ్డి తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, జిల్లా రిజిస్ట్రార్ శ్రీ రామ్ కుమార్, ఎల్ డి ఎం రవి కుమార్, సంబంధిత శాఖల లైన్ డిపార్ట్మెంట్ అధికారులు, మున్సిపల్ కమిషనర్ లతో జీఎస్టీ శాఖలో కొనసాగుతున్న కార్యక్రమాలపై జీఎస్టీ కోఆర్డినేషన్ కమిటీ సమావేశమును నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జీఎస్టీ అరియస్ కలెక్షన్, పన్ను ఎగవేత కేసుల పరిశీలన వాటి పరిష్కారానికి అవసరమైన విభాగాల మధ్య సమన్వయం అంశాలపై విస్తృతంగా చర్చించారు. పన్ను ఎగవేత కేసుల్లో పోలీస్ శాఖ సహకారం కీలకమని పేర్కొన్నారు. జీఎస్టీ అధికారులు ఫిర్యాదులు నమోదు చేయడానికి పోలీస్ స్టేషన్లను సంప్రదించి నప్పుడు, సంబంధిత కేసులను నమోదు చేసి దర్యాప్తు చేపట్టడంలో పూర్తి సహకారం అందించాలని తెలిపారు. అదేవిధంగా, పన్ను ఎగవేతకు సంబంధించిన ఆస్తులను గుర్తించినప్పుడు, వాటిని రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా 22-ఏ కింద నమోదు చేసి, తదుపరి లావాదేవీలకు అనుమతించకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. పన్ను ఎగవేతదారులకు సంబంధించిన బ్యాంకు లావాదేవీల వివరాలను సకాలంలో అందజేయాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ తెలియజేశారు. జిల్లా స్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి,పన్ను ఎగవేత నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు..ఈ సమావేశంలో వరలక్ష్మి రేణుక ఏ. శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు అన్నప్రసాదాలు

**- దాతల సహకారంతో రోజుకు సుమారు 3 వేల మందికి భోజన వితరణ**

**- మధ్యాహ్నం తొమ్మిది రకాల వంటకాలతో మహా ప్రసాదం**

**- అన్నప్రసాదాలపై భక్తుల హర్షం**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్ :** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలాదిమంది భక్తులు విచ్చేస్తుండగా, వారి సౌకర్యార్థం టీటీడీ దాతల సహకారంతో ప్రతి రోజూ రుచికరమైన న్నప్రసాదాలను నిరంతరాయంగా అందిస్తోంది. భక్తులు ఈ సేవపై ఆనందం వ్యక్తం చేస్తూ టీటీడీకి కృతజ్ఞతలు తెలుపుతున్నారు. తిరుమల శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు టీటీడీ అనాదిగా ఉచిత అన్నప్రసాద వితరణను యజ్ఞంగా నిర్వహిస్తోంది. ఇదే విధంగా టీటీడీ అనుబంధ ఆలయాల్లో కూడా దాతల సహకారంతో అన్నప్రసాదాల వితరణకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. టీటీడీ ఛైర్మన్ బిఆర్. నాయుడు, ఈఓ రవిచంద్ర ఆదేశాల మేరకు, జేఈఓ వీరబ్రహ్మం, ఆలయ ప్రత్యేకాధికారి డా.టి. రవి పర్యవేక్షణలో, ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్ ఆధ్వర్యంలో ఈ అన్నప్రసాద సేవ సమర్థవంతంగా కొనసాగుతోంది. ప్రతిరోజూ ఉదయం సుమారు 700 మంది భక్తులకు పొంగలి, సేమియా ఉప్మా, టమాటా రైస్, కిచిడి, వెజ్ రైస్, చట్నీ, కేసరి వంటి పదార్థాలు అందిస్తున్నారు. మధ్యాహ్నం అన్నం, ఆకుకూర పప్పు, చట్నీ, సాంబారు, రసం, పెరుగు, అప్పడాలు, స్వీటు, అరటిపండు తదితర తొమ్మిది రకాల వంటకాలతో మహా ప్రసాదం వడ్డిస్తున్నారు. రాత్రి సుమారు 700 మందికి దొండకాయ రైస్, కిచిడి, టమాటా రైస్, వెజ్ రైస్ అందిస్తున్నారు. అదనంగా, టీటీడీ అన్నప్రసాదం విభాగం ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఉదయం పొంగలి, ఉప్మా, వడ, చట్నీ, సాంబారు; మధ్యాహ్నం, రాత్రి సాంబారు అన్నం, పెరుగు అన్నం నిరంతరాయంగా పంపిణీ చేస్తున్నారు. శుభ్రత, రుచి, సమయపాలనతో నిర్వహిస్తున్న ఈ అన్నప్రసాద సేవ భక్తుల ప్రశంసలు అందుకుంటోంది.





# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం గిరి ప్రదక్షిణ మార్గానికి శంకుస్థాపన

- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డితో వర్చువల్‌గా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శంకుస్థాపన
- ఆంధ్రప్రదేశ్ ను ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నా
: దేవాదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- 22 కిలోమీటర్లు గిరిప్రదక్షిణ మార్గం రోడ్డు పనులను పూర్తి చేసి భక్తులందరికీ అందుబాటులోకి తీసుకొచ్చాం
: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్
- ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గిరి ప్రదక్షిణ మార్గమును ప్రజలకు అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి తెచ్చాం
:ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి
- గిరి ప్రదక్షిణ రోడ్డు మార్గాన్ని పూర్తి చేయడం సంతోషం
: చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, ఈవో టీ బాపిరెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్ :** దేవాలయాలే మన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అని, గిరి ప్రదక్షణ చేసిన ప్రతి భక్తునికి కైలాసగిరి పుణ్యఫలం దక్కాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. శుక్రవారం శ్రీకాళహస్తి స్వామి దేవస్థానంలో ఆలయ ఆవరణం మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జవహర్లాల్, శ్రీకాళహస్తి, తిరుపతి ఎమ్మెల్యేలు బొజ్జల సుధీర్ రెడ్డి, ఆరని శ్రీనివాసులు, గిరి ప్రదక్షణ మార్గం శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమం వర్చువల్ గా ప్రారంభించగా, తిరుపతి జిల్లా నుంచి శ్రీకాళహస్తి ఆలయం ప్రాంగణం నుంచి ఆలయం ఈ వో బాపిరెడ్డి, ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, హ్యాండ్ క్రాఫ్ట్ చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, బీజేపీ నాయకులు కోలా ఆనంద్, జిల్లా అటవీ శాఖ అధికారి సాయి ప్రసాద్, కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం, అగ్రికల్చర్ మార్కెటింగ్ చైర్మన్ చెంచు నాయుడు, శ్రీకాళహస్తి ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, ట్రస్ట్ బోర్డు సభ్యులతో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి అని తెలిపారు. 42 ఆలయాలను గుర్తించి మహా శివరాత్రి పర్వదినాన్ని అధికారికంగా నిర్వహిస్తున్నాం అని తెలిపారు. మహా శివరాత్రి హిందూ ధర్మానికి, సనాతన ఆచారాలకు అనుగుణంగా జరుపుకుంటున్నాం అని ఈ సందర్భంగా శ్రీకాళహస్తి గిరిప్రదక్షణ మార్గం ప్రారంభించడం ఆనందం కలిగించిందన్నారు. హిందూ ధార్మిక సంస్థలు, సనాతన ధర్మ పరిరక్షణలో అందరికంటే ఒక అడుగు ముందుండే వ్యక్తి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. వారి ఆధ్వర్యంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం శుభసూచకమని తెలిపారు. కైలాసగిరి ప్రదక్షణ చేసే భక్తుల కోసం మార్గాన్ని ఏర్పాటు చేసి రెండు విభాగాలుగా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. కూటమి ప్రభుత్వంలో దూప దీప నైవేద్యం స్కీం కింద 5,821 ఆలయాలకు నెలకి రూ. 10 వేల చొప్పున పంపుతున్నామనాన్మని 2027 పుష్కరాల సందర్భంగా పురాతన ఆలయాల పరిరక్షణకు చర్యలు 495 ఆలయాల పునర్నిర్మాణ కార్యక్రమానికి రూ. 608 కోట్లు వెచ్చించి పనులు చేపట్టామని ఏజెన్సీ ప్రాంతాల్లో, వెనుకబడిన ప్రాంతాల్లో శ్రీవాణి ఆలయాల పేరిట టీటీడీ ఆర్థిక సహకారంతో 5 వేల ఆలయాలకి రూ. 750 కోట్లు కేటాయించి చిన్న చిన్న ఆలయాలు నిర్మిస్తున్నాం అని తెలిపారు. ఇప్పటికి 697 ఆలయాలకు, 113.25 కోట్ల నిధులు మంజూరు చేస్తూ అనుమతులు ఇచ్చాం అని, 1516 ఆలయాలకు పాలకవర్గాలు నియమించాల్సి ఉంటే 1,002 నియమించామని, మిగిలినవి కూడా నియామకాలు త్వరలో చేపడతామాని గోదావరి పుష్కరాల పేరిట 31 ప్రధాన ఆలయాలను రూ. 37 కోట్లతో అభివృద్ధి చేస్తూ ఆంధ్రప్రదేశ్ ను ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. శ్రీకాళహస్తి దేవస్థానం అభివృద్ధి, గిరి ప్రదక్షణ మార్గం నిర్మాణం, ఆలయాల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గిరి ప్రదక్షణ మార్గ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం చేయడం జరిగిందని తెలిపారు. 22 కిలోమీటర్ల గిరి ప్రదక్షణ మార్గ అభివృద్ధికి సుమారు రూ.10 కోట్లు వెచ్చిస్తున్నట్లు వెల్లడించారు అన్నారు. గిరి మార్గం రెండు వైపులా స్వచ్ఛత, హరితీకరణ కార్యక్రమాలు చేపట్టి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించనున్నట్లు తెలిపారు. గిరి ప్రదక్షణ చేసిన ప్రతి భక్తుడికి కైలాసగిరి పుణ్యఫలం దక్కాలని ఆకాంక్షించారు. దేవాలయాలే మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొంటూ, గతంలో జరిగిన నిర్లక్ష్యాలను పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాలక మండలి బాధ్యతాయుతంగా వ్యవహరించి ఆలయ ఆస్తులు, నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో, ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆలయంలో ధర్మ పరిరక్షణకు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోందని అని తెలిపారు. దేవదాయశాఖ మంత్రి అనంత రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆలయాల అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అయ్యప్ప దేవాలయం, లక్ష్మీనరసింహ స్వామి దేవాలయానికి ఘాట్ రోడ్డు నిర్మాణం (రూ.3.70 కోట్లు), కోటకుండ--కొత్తపాలెం రోడ్డు (రూ.4 కోట్లు), వాడపల్లి, ఏడు వాగల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి గోదావరి కరకట్ట రోడ్డు (రూ.4 కోట్లు) వంటి పనులు మంజూరయ్యాయని తెలిపారు. ఉపాధి హామీ పథకం, పంచాయతీరాజ్ నిధులతో సుమారు 22 ప్రధాన దేవాలయాలకు రోడ్లు, వసతి సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. చిన్న ఆలయాలకు కూడా రవాణా సౌకర్యాల అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. కొత్తగా ఎన్నికైన ట్రస్ట్ బోర్డు సభ్యులైన 17 మందికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ, ఆలయ అభివృద్ధి, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుమారుగా 22 కిలోమీటర్లు కలిగిన ఈ గిరిప్రదక్షిణ మార్గం భక్తులందరికీ ఎంతో అనుకూలంగా రోడ్డు పనులను పూర్తి చేసి భక్తులందరికీ అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. స్వామి అమ్మవార్లు ప్రతి కనుమ పండుగ, శివరాత్రి నాడు గిరిప్రదక్షిణ మార్గాన తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా ప్రతి నెల పౌర్ణమి రోజు భక్తుల ఎక్కువ మంది ఈ రోడ్డు మార్గాన్ని ఉపయోగించుంటారు అని అన్నారు. గత శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు ఆ ఒక్క రోజునే సుమారు 35 వేల మంది భక్తులు ఈ గిరి ప్రదక్షిణ చేశారన్నారు. అదే విధంగా 22 కిలోమీటర్ల మొత్తానికి భక్తుల సౌకర్యార్థం రాత్రి సమయంలో ఇబ్బందులు కలగకుండా బోర్డు ద్వారా రోడ్డు మార్గానికి స్ట్రీట్ లైట్స్ , మరుగు దొడ్లు, త్రాగు నీటి సదుపాయం, సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ 2018 సంవత్సరంలో మా నాన్న గిరి ప్రదక్షిణ మార్గమును ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు ఈ పనులను ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గిరి ప్రదక్షిణ మార్గమును ప్రజలకు అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం సాకారం అయినందుకు డిప్యూటీ సీఎం దేవాదాయ శాఖ మంత్రివర్యులు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు. ఆలయ చైర్మన్ మాట్లాడుతూ గతంలో గిరిప్రదక్షిణ మార్గాన్ని తిరగాలంటే ప్రజలు చాలా ఇబ్బందులు పడే వారిని, ఆ కొండ చుట్టు ఈ రోడ్డు మార్గాన్ని వేయడం వలన పెద్ద లక్షల మంది ప్రజలు మార్గాన్ని ఉపయోగించుకుంటున్నారని ఈ మార్గాన్ని ఆ శివుని ఆశీస్సులతో మీ చేతుల మీద ప్రారంభించడం భక్తులు బోర్డు మెంబర్లు చాలా సంతోశిస్తున్నామన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా గిరి ప్రదక్షిణ మార్గమును భక్తులు వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడే వాళ్ళని అలాంటి పరిస్థితిలో గిరి ప్రదక్షణ రోడ్డు మార్గమును భక్తులకు సౌకర్యార్థం అన్ని సౌకర్యాలను పూర్తిచేసి అందుబాటులోకి తీసుకుని రావడం జరిగిందని చాలా సంతోషంగా ఉందని భక్తులు తమ మనోభావాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోర్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.







# నగరంలో అనధికారిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు : కమిషనర్

- బి.పి.ఎస్., ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికై కంట్రోల్ నెంబర్ ఏర్పాటు
- అనధికారిక ఇంటి పన్నులు మార్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం
- సమస్యల పరిష్కారానికై కంట్రోల్ నెంబర్ : 0877- 2256766, 9000822909

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** తిరుపతి నగరంలో తోపుడు బండ్లు, పండ్లు, పూలు, కూరగాయలు విక్రయించే వారి వద్ద ఎవరైనా అనధికారిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సమస్యల పరిష్కారం కొరకు కంట్రోల్ నెంబర్ 0877- 2256766, 9000822909 కమిషనర్ ఎన్.మౌర్య హెచ్చరించారు. నగరంలోని ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ టెండర్ దారుడు సకాలంలో నగదు చెల్లించనందున టెండర్ రద్దు చేశారని తెలిపారు. కావున మార్కెట్ కు సంబందించిన వసూళ్లు నగరపాలక సంస్థ సిబ్బంది చేస్తున్నారని తెలిపారు. ప్రయివేట్ వ్యక్తులు ఎవ్వరూ కూడా నగరంలో పన్నులు పండ్లు, కూరగాయలు, పూలు, తోపుడు బండ్ల వారి వద్ద నగదు వసూలు చేయరాదనీ తెలిపారు. నగరపాలక సంస్థ సిబ్బంది కాకుండా ప్రయివేట్ వ్యక్తులు వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**బి.పి.ఎస్, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికి కంట్రోల్ నెంబర్.**

బి.పి.ఎస్, ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక కంట్రోల్ నెంబర్లు 0877- 2256766, 9000822909 ఏర్పాటు చేశామని తెలిపారు. ఎవరి దరఖాస్తులు ఎక్కడ ఉన్నాయి, ఎన్ని రోజుల్లో క్లియర్ అవుతాయి వంటి సమాచారం ఎప్పటికప్పుడు తెలిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే అవసరమైన పత్రాల సమాచారం కూడా అందించి త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలే స్వయంగా ఆన్లైన్ ద్వారా బి.పి.ఎస్. ధరఖాస్తులు చేసుకునేలా అవకాశం కల్పించిందని తెలిపారు. డ్రాయింగ్ తయారు చేసి ద్వీూ దరఖాస్తు దాఖలు చేయుటకు మీ దగ్గరలోని సచివాలయ ప్లానింగ్ సెక్రటరీని సంప్రదించాలని, డ్రాయింగ్ తయారికి ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరము లేదని తెలిపారు. అనధికారిక ఇంటి పన్నులు మార్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నాం. తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో కొంతమంది ఇంటి యజమానులు ఎటువంటి పత్రాలు సమర్పించకుండా పన్నులు మార్చుకున్న, మార్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. నగరపాలక సంస్థ వెబ్ సైట్ లో మార్పుదల చేసినట్లు గుర్తించామని తెలిపారు. దీనిపై విచారణ చేయాలని సైబర్ క్రైమ్ అధికారులకు, పిర్యాదు చేశామని తెలిపారు. ఇంటి పన్నులు మార్పుదల చేసిన చేసుకున్న ఇంటి యజమానులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎస్పీ కి పిర్యాదు చేశామని తెలిపారు. వెబ్ సైట్ లో పేర్లు మార్చిన సిబ్బంది పై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.



బిపిఎస్, ఎల్.ఆర్.ఎస్. ధరఖాస్తుల నమోదు, మార్కెట్ లో అనదికారిక వసూళ్లు, ఇంటి పన్నుల మార్పు తదితరాలకు సిబ్బంది ఎవరైనా నగదు అడిగినా, నగరపాలక సంస్థ లోశాఖపరమైన సమస్యలు ఉంటే హెల్ప్ లైన్ నెంబర్ 0877- 2256766, 9000822909 ను సంప్రదించాలని కమిషనర్ తెలిపారు.

# శ్రీరామలో ప్రాంగణ ఎంపికలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. శుక్రవారం కళాశాల ప్రాంగణంలో హైదరాబాద్ కు చెందిన ఎంఆర్ఎఫ్ సంస్థ ప్రతినిధులు హాజరై విద్యార్థులకు రాతపరీక్ష, టెక్నికల్, హెచ్ ఆర్ రౌండ్లు నిర్వహించి అందులో నుంచి 21 మంది విద్యార్థులను ఎంఆర్ఎఫ్ సంస్థ డిప్యూటీ మేనేజర్ రఘురాం ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మన్నెం రామిరెడ్డి ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు తమ కళాశాలలో అన్ని విధాల సదుపాయాలు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మన్నెం.రామసుబ్బారెడ్డి, డైరెక్టర్ మన్నెం.అరవింద్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.కె.జయచంద్ర, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎన్. వాసు, ప్లేస్మెంట్ ఆఫీసర్ టి.విష్ణువర్ధన్ రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి మధ్యాహ్నం ఒక గంట వరకు విద్యుత్ అంతరాయం

**శాంతిపురం మేజర్ న్యూస్:** శనివారం అనగా 14.02.2026 నాడు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు 33/11 కె.వి విద్యుత్ ఉపకేంద్రలలో మరమ్మత్తు పనులు కారణంగా శాంతిపురం రామకుప్పం మండలాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడును. అందువల్ల ప్రజలు సహకరించవలసిందిగా తెలియజేశారు చైర్మన్ వి.జి ప్రతాప్ వైస్ చైర్మన్ శ్వనాథ్ , ఎండి సోమశేఖర్ పాలకవర్గ సభ్యులు తెలిపారు.

# ఎస్టియు ఉపాధ్యాయ సంఘం ధర్నా



పెద్దపంజాణి,మేజర్ న్యూస్: రాష్ట్రోపాధ్యాయ రాష్ట్ర సంఘం (ఎస్టీయూ) పిలుపు మేరకు పిఆర్సి కమిటీ నియామకం, డీఏ అరియర్స్, ఈఎల్ అరియర్ బిల్స్ బకాయిలు, పిఎఫ్ బకాయిలు చెల్లించడం, సిపిఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ అమలు చేయడంతో సహా పలు డిమాండ్ల సాధనకై శుక్రవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగిందని పెద్దపంజాణి మండల ఎస్టియు ఉపాధ్యాయ సంఘ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు పెద్దపంజాణి మండల శాఖ సంఘ నాయకులు, సభ్యులు బాబురెడ్డి, గురుప్రసాద్, శివప్రకాష్ బాబు, నారాయణ స్వామి, అంజాద్ అలీ ఖాన్,నాగరాజు, బయన్న, కె. నారాయణ స్వామి, రెడ్డివారి హరీష్, లక్ష్మీపతి, బాలాజీ, శ్రీనివాసులు, లింగయ్య, శేఖర్,ఉష, నీరజ, హేమావతి, శోభ,పవన్, మంజునాథ్, శ్రీనివాసులు, హరీష్, కె. జయచంద్ర పాల్గొన్నారు.

# ఒలింపియాడ్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన పివైవి విద్యార్థులు



**శాంతిపురం మేజర్‌న్యూస్ :** స్థానిక మండల పరిధిలోని శ్రీ శ్రీ పరమాంసయోగనంద విద్యాలయంలో డివివి (అసోసియేట్ ) విద్యాసంస్థచే 11వ తేదీన నిర్వహించిన ఒలంపియాడ్ కాంపిటీటివ్ ఎగ్జామ్ లో శ్రీ శ్రీ పరమాంస యోగనంద విద్యాలయ విద్యార్థి వి.అనగ (2 ర్యాంక్) ద్వితీయ స్థానం పొందడం ఎంతో గర్వకారణం అని విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీ ఆజాద్ హుస్సేన్ ద్వితీయ స్థానం కైవసం చేసుకున్న ఎన్. అనగ కు సైకిల్ బహుమతి ప్రధానం చేయడం జరిగింది.అదేవిధంగా ఈ పోటీ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులకు స్కూల్ బ్యాగ్ లు, లంచ్ కిట్, వాటర్ బాటిల్స్ ను బహుమతిగా ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మన విద్యాలయ ప్రతిభను ఉన్నత స్థానానికి తీసుకువెళ్లాలని ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు అన్ని కృత్యాలలో నైపుణ్యం పెంచుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యాలయ ప్రిన్సిపల్‌శ్రీ ఆజాద్ హుస్సేన్ విద్యార్థులను అభినందించారు. విద్యాలయం నందు ఈ ఒలంపియాడ్ ఎగ్జామ్ ను నిర్వహించిన ఉపాధ్యాయుని శ్రీ నిహారికలి ను అభినందించారు .

# తమిళనాడు తిరువల్లూరు ఘటనపై స్పష్టీకరణ



**నగరి మేజర్‌న్యూస్ :** బుధవారం నగరి డీఎస్పీ సయ్యద్ మొహమ్మద్ అజీజ్, నగరి ఇన్స్పెక్టర్ మల్లికార్జున ఒక కేసు నిమిత్తం తిరువల్లూరు కు వెళ్లారు. ఆ సందర్భంగా అక్కడ కొంతమంది యూట్యూబర్లు అనవసరంగా కల్పించిన ఘటనపై నగరి అర్బన్ ఇన్స్పెక్టర్ వాస్తవాలను వివరించారు.ఈ ఘటనకు సంబంధించి ప్రచారంలో ఉన్న అపోహలకు తావులేకుండా, నిజానిజాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయడమే లక్ష్యంగా ఈ వివరణను అందించామని తెలిపారు.

# సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి ఉత్సవాలు



**పుంగనూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని సుగాలమిట్ట సంత్ సేవాలాల్ మహారాజ్ సేవాగడ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీ జయంతి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆ కమిటీ సభ్యులు శుక్రవారం విలేకరుల సమావేశంలో తెలిపారు ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు బాలాజీ మాట్లాడుతూ8 తాండాలలో వున్నా బంజారా ప్రజలు, చుట్టూ పక్కన ఉన్న అన్ని మండలాలలో ఉన్నటువంటి మన బంజారా లు ఆదివారం సుకలమిట్ట నుండి మూడేప్ప సర్కుల వరకు జరుగు ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమం లోజనరల్ సెక్రటరీ రెడ్డి నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజ నాయక్,వైస్ ప్రెసిడెంట్ శ్రీరాములు నాయక్,ట్రెజరర్ గోపాల్ నాయక్ కమిటీ సభ్యులు 8 తండాలో ఉన్న పెద్దలు పాల్గొన్నారు.

# జిఎస్టీ మార్పులతో కొనుగోలు శక్తి పెంపు : సీజీఎస్టీ, కస్టమ్స్ కమిషనర్ డా.సతీష్ ధవలే



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిఎస్టీ వంటి పన్ను విధానాలుతో మధ్య, దిగువ మధ్యతరగతి కుటుంబాల నిర్ణయాలపై ప్రభావం చూపు తాయని, జిఎస్టీ 2.0 లోని మార్పులవలన కొనుగోలు శక్తీ పెరుగుతుందని సీజీఎస్టీ, కస్టమ్స్ కమిషనర్ డాక్టర్ సతీష్ ధవలే అన్నారు. పద్మావతి మహిళా వర్సిటీ అధ్యయన విభాగం, న్యూఢిల్లీ సెంటర్ ఫర్ వుమెన్స్ డెవలప్మెంట్ స్టడీస్ సహకారంతో ఐసిఎస్ఎస్ఆర్ ఆధ్వర్యంలో "జిఎస్టీ రేఫామ్స్ అండ్ ఇట్స్ ఇంపాక్ట్ ఆన్ కన్సూమప్షన్ పాటర్న్స్ ఆఫ్ మిడిల్ అండ్ నియో మిడిల్ క్లాసెస్ విత్ ఏ జెండర్ ప్రాస్పెక్టివ్" అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించారు. సావేరి సెమినార్ హాల్లో శుక్రవారం రిజిస్టర్ ప్రొఫెసర్ ఆర్ ఉష అధ్యక్షతన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జిఎస్టీ భారతదేశంలో ఎలా అమలులోకి వచ్చిందో వివరించారు. జీఎస్టీ ద్వారా పన్ను వ్యవస్థ సరళీకృతమైందని, పారదర్శకత పెరిగిందని, పన్ను పరిధి విస్తరించిందని తెలిపారు. అకాడెమిక్ కార్యక్రమాలు అమలులో ఉన్న విధానాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరమన్నారు. సాంకేతిక సమావేశాల్లో అసిస్టెంట్ కమిషనర్ జి.రమామణి జీఎస్టీ అమలు విధానం, చిన్న వ్యాపారాలు మహిళా పారిశ్రామిక వేత్తలపై దాని ప్రభావం గురించి వివరించారు. ఐసిఎంఏఐ చైర్మన్ సిఎంఏ డా.ఎ.పార్థసారథి జీఎస్టీ 2.0లో వినియోగపు అలవాట్లు ఎలా మారుతున్నాయి, దాని ప్రభావం ఎలా ఉపయోగపడుతుందో అన్న విషయాలపై మాట్లాడారు. ప్యానల్ చర్చల్లో అనుభవజ్ఞులైన ఎస్వియూ ఎకనామిక్స్ మాజీ ప్రొఫెసర్ డా.డి.కృష్ణమూర్తి, చార్టెడ్ అకౌంట్ డా.ఎం.సి డా.జి. ఇందిరా ప్రియదర్శిని, లావిభాగం ప్రొఫెసర్ భాగ్య తేజ, సి కోమల, ఎస్.వి. భారతీ, అలాగే డీన్ స్కూల్ ఆఫ్ సోషల్ సైనెన్స్ అండ్ హ్యూమానిటీస్ ప్రొ సి.వాణి, డా.పి.నీరజ, డా.పి.మాధవి, డా.పి.రూపా, డా.ఎన్.రజని, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, పన్ను నిపుణులు, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కల్తీ పాల పై వస్తున్న వార్తలు అసత్యం

- అసత్య ప్రచారాలు చేసి ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తే చర్యలు తప్పవు
- కుప్పం డీఎస్పీ పార్థసారథి



**కుప్పం, మేజర్‌న్యూస్:** సామాజిక మాధ్యమాలు, కొన్ని న్యూస్ ఛానళ్లలో కుప్పం నియోజక వర్గంలో కల్తీ పాలు తయారీ, విక్రయాలు జరుగుతున్నాయంటూ వస్తున్న ప్రచారం పూర్తిగా అసత్యమని కుప్పం డి.ఎస్.పి పార్థసారథి పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. గత రెండు మూడు రోజులుగా కుప్పంలో కల్తీ పాలు తయారు చేసి విక్రయిస్తున్నారంటూ ప్రచారం జరుగుతుండటంతో ప్రజల్లో అయోమయం నెలకొన్నట్లు పోలీసులు తెలిపారు. అయితే కుప్పం నియోజకవర్గ పరిధిలో ఎక్కడా కల్తీ పాలు తయారీ, విక్రయాలు జరగలేదని స్పష్టంగా పేర్కొన్నారు. కల్తీ పాలు తయారీకి సంబంధించిన ప్రధాన నిందితులు శాంతిపురం, గుడుపల్లి, రామకుప్పం మండలాలకు చెందినవారైనా, వారు కర్ణాటక రాష్ట్ర పరిధిలోనే ఈ అక్రమ కార్యకలాపాలు నిర్వహించినట్లు విచారణలో వెల్లడైందన్నారు. కర్ణాటక ప్రభుత్వ మిల్క్ పౌడర్, బయట మార్కెట్లో లభించే మిల్క్ పౌడర్, పామ్ ఆయిల్ ఉపయోగించి కల్తీ పాలు తయారు చేస్తున్నట్లు సమాచారం అందడంతో కెజిఎఫ్ అండర్సన్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బల్లగిరి గ్రామంలో ప్రత్యేక దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో వెంకటేష్, బాలాజీతో పాటు పలువురు నిందితులను అదుపులోకి తీసుకుని, ఎస్సెన్షియల్ కమొడిటీస్ యాక్ట్, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ యాక్ట్, భారతీయ న్యాయ సంహిత వివిధ సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేసినట్లు తెలిపారు.విచారణలో ట్రాన్స్‌పోర్టర్లు, మిల్క్ పౌడర్ సరఫరాదారులు, కల్తీ పాలు కొనుగోలు చేసిన వ్యక్తులను కూడా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించారు. ప్రాథమిక విచారణలో కల్తీ పాలను పూర్తిగా కర్ణాటక రాష్ట్ర పరిధిలోనే తయారు చేసి అక్కడి డైరీలకు మాత్రమే సరఫరా చేసినట్టు తేలిందని, కుప్పం నియోజకవర్గంలోని ఏ డైరీకీ ఈ పాలు చేరలేదని పోలీసులు స్పష్టం చేశారు.వాస్తవాలు తెలుసుకోకుండా అసత్య ప్రచారం చేసి ప్రజల్లో భయాందోళనలు సృష్టించే వారి పై చట్టపరమైన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరించారు.

# జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేయాలి

- యువగళంలో నారా లోకేష్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి
- రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ యూనివర్సిటీల అవినీతి అక్రమాలను అరికట్టాలి : ఏఐఎస్ఎఫ్ డిమాండ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77ను వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఎస్వియూ, ఎం ఆర్ పల్లి సర్కిల్ వేరువేరుగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండి చలపతి మాట్లాడుతూ పీజీ విద్యార్థుల విద్యా హక్కులను దెబ్బతీస్తూ, ఉన్నత విద్యా వ్యవస్థను బలహీనపరుస్తున్న జీవో నెంబర్ 77ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, పెండింగ్ లోని ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ జీవో అమలుతో పీజీ విద్యార్థులపై అదనపు ఆర్థిక భారం పడటమే కాకుండా, విద్యా ప్రమాణాలు పడిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు నిధుల కొరత, సిబ్బంది లోటుతో ఇబ్బందులు పడుతున్న సమయంలో ఇలాంటి నిర్ణయాలు విద్యార్థుల భవిష్యత్ అయోమయ పరిస్థితుల్లోకి వెళుతుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న 3480 ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, బోధనా సిబ్బంది లేకపోవడం వల్ల పీజీ విద్యార్థులు నాణ్యమైన విద్యను పొందలేకపోతున్నారు. విశ్వవిద్యాలయాల ప్రతిష్ట దెబ్బతింటుందని వాపోయారు. అలాగే ప్రైవేట్ యూనివర్సిటీలలో జరుగుతున్న అవినీతి, అధిక ఫీజుల వసూళ్లు, అక్రమ ప్రవేశాలు వంటి అంశాలను ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. టాయిలెట్స్, మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా విద్యా వ్యవస్థను కాపాడాలన్నారు. యువగళంలో మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సి.ప్రవీణ్ కుమార్, యూనివర్సిటీ ఇంచార్జ్ చిన్న, నగర నాయకులు వినయ్, మోహన్, వెంకటేష్, అశోక్, వెంకీ, నరసింహులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతలో శిఖరాగ్రానికి కేంద్రం పురస్కారం



**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని బొమ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిశుభ్రత, సేవల నాణ్యతలో అత్యుత్తమ ప్రమాణాలు నెలకొల్పుతూ కేంద్ర ప్రభుత్వం ప్రదానం చేసే ప్రతిష్ఠాత్మక కయాకల్ప్ పురస్కారాన్ని కైవసం చేసుకుంది. ఈ గౌరవం దక్కిన సందర్భంగా డాక్టర్ రశ్మిత మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రం ప్రాంగణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టారు. భారీ యంత్రంతో పరిసరాలను పూర్తిగా శుభ్రపరచి, చెత్తను తొలగించారు. అనంతరం పచ్చదనం పెంపొందించేందుకు పలు రకాల మొక్కలను నాటారు. రోగులకు స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. భవిష్యత్తులో కూడా సేవా ప్రమాణాలను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ పురస్కారం ద్వారా బొమ్మసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంతీయంగా ఆదర్శంగా నిలిచింది.

# శివరాత్రి ఉత్సవాలకు ఎస్ఐకి ఆహ్వానం



**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం మండలం లో జరిగే శివరాత్రి ఉత్సవాలకు వెదురుకుప్పం ఎస్సైకి మాజీ జెడ్పిటిసి బండి గోవర్ధన్ రెడ్డి ఆహ్వానం అందజేశారు. డిఆర్ఎన్ కండ్రిగ సమీపంలో వెలసి ఉన్న అరుణగిరి క్షేత్రంలోని శ్రీ కొండమల్లీ శ్వర స్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు వెదురుకుప్పం ఎస్సై నవీన్ బాబుకు ఆహ్వాన పత్రిక అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జడ్పీ సీఈఓ

**తడ, మేజర్ న్యూస్:** తడ మండలం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నెల్లూరు జడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి ఎంపీడీఓ కార్యాలయం ను తనిఖీ చేశారు. ఎంపీడీవో కార్యాలయం నందు రికార్డులను, ఆఫీస్ గదులను పరిశీలించారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని తెలిపారు. ఎంపీడీవో కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. తడ ఎంపీడీవో కార్యాలయం నందు సిబ్బంది కొరత ఉన్నందున ఎంపీడీవో శేఖర్ నాయక్, ఎంపీపీ కొలివి రఘు సీఈవో శ్రీధర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.



## భక్తిశ్రద్ధలతో ధనకొండ గంగమ్మ మహా సంప్రోక్షణ



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** తానికొండ కులదైవం దొనకొండ గంగమ్మ మహా సంప్రోక్షణ కార్యక్రమం శుక్రవారం నెత్తుకుప్పం గ్రామంలో అత్యంత వైభవంగా జరిగింది అమ్మవారికి మాజీ ఎంపీపీ తానికొండ కేసులు నాయుడు నేలతళాలు మంగళ వాయిద్యాలు నడుమ పసుపు కుంకుమ పట్టు వస్త్రాలు పూజారి కృష్ణ మందిర్ కి అందజేశారు అనంతరం వేద పండితులు వేదమంత్రోచ్ఛారణ నడుమ అమ్మవారి మూలవిరాట్ గర్భగుడిలో ప్రతిష్టింపజేశారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేసి అన్న ప్రసాద వితరణ చేశారు.

## వైద్య సిబ్బంది కరపత్రాలు పంపిణీ

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం ఆధ్వర్యంలో పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కృష్ణ చైతన్య తమ సిబ్బందిచే కరపత్రాలను ఎంపీడీవో కార్యాలయంలో ఆవిష్కరణ చేశారు. నులిపురుగులు నివారణ మాత్రలు, వాటి ఉపయోగాలను గురించి వివరించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పురుషోత్తం ఆధ్వర్యంలో పి4 మార్గదర్శకులు-బంగారు కుటుంబాల కార్యక్రమ యొక్క కోఆర్డినేటర్లు కార్తీక్, మాధురి చే పంచాయతీ అభివృద్ధి అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. వి బి జి రామ్ జి ఉపాధి హామీ పథకం ఎస్ఆర్పి కన్నా రెడ్డి ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీవో మీనా కుమారి, ఇందు, ఐసిడిఎస్ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, డిఆర్పీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ వీరభద్ర స్వామి ఆలయ 12వ వార్షికోత్సవం



**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** నగరం లోని గంగినేని చెరువు సమీపంలో కొలువుదీరిన శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో 12వ వార్షికోత్సవాన్ని రజక కులస్థుల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ స్వామి వారికి హోమాది కార్యక్రమాలు శాస్త్రోక్తకంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుట్టి, కుమార్, సూరి, వెంకటేష్, చిట్టి సునీల్, శ్రీహరి, శ్రీనివాసులు, సుబ్రమణి, బాబు, ప్రభు, వినాయకం, సురేష్, బుజ్జి, మురళీ, రవి, వినోద్ కుమార్,సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ వాల్ పోస్టర్లు ఆవిష్కరణ

**రొంపిచెర్ల మేజర్ న్యూస్:** రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, డాక్టర్ దినేష్ కుమార్ నాయక్, డాక్టర్ వినయ్, ఎంఈఓ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఈనెల 17 తేదీన 1 సంవత్సరం నిండిన పిల్లల నుండి 19 సం. వయసు పిల్లలందరికీ కు ఆల్బెండజోల్ మాత్రలను వేస్తామని తెలిపారు. ఆబ్సెంట్ మాత్రలను పిల్లలు వేసుకోవటం వల్ల కడుపులో ఉన్న నులి పురుగులు చనిపోతాయన్నారు. దీని వల్ల పిల్లలు తీసుకున్న పోషకహారం లోని పోషకాలు పిల్లలకు అందడంతో పాటు రక్త హీనత కలగకుండా కాపాడుతుందన్నారు. వైద్యాధికారులు ఆల్బెండజోల్ మాత్రలను యం పి డి ఓ, యం ఈ ఓ, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ కు మాత్రలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శిరీష, సి హెచ్ ఓ అమ్మాణ్ణి,మండల ఆరోగ్య విద్యాధికారి రాజేశ్వరి ,హెల్త్ సూపర్వైజర్ పంకజ,ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేడు పాఠశాలలకు సెలవు లేదు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు శనివారం యధావిధిగా పనిచేస్తాయని డీఈఓ కేవీఎన్ కుమార్ ఒకప్రకటనలో తెలిపారు. గతంలో మొంథా తుఫాన్ కారణంగా సెలవులు ప్రకటించిన నేపథ్యంలో రెండవ శనివారం పనిదినంగా నిర్ణయించినట్లు తెలియజేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తప్పక పాఠశాలలకు హాజరుకావాలని తెలిపారు.

## చిత్తూరులో ఘోర రోడ్డు ప్రమాదం

**- నగరం సమీపంలో ఇరువారం జంక్షన్ వద్ద కారుపై పడ్డ కంటైనర్**
**- పూర్తిగా ధ్వంసం మైన కారు...**
**- కారులో ప్రయాణిస్తున్న సాఫ్ట్‌వేర్ యువకుడి మృతి.....**
**- మృతుడు గుడిపాల మండలానికి చెందిన వ్యక్తిగా గుర్తించిన పోలీసులు**
**- వాహనాల రాకపోకలకు అంతరాయం....**





**చిత్తూరు క్రైమ్, మేజర్ న్యూస్:** నగరంలో శుక్రవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఒక సాఫ్ట్వేర్ యువకుడు మృతి చెందాడు. ప్రమాదంతో సంఘటన స్థలం భయానకంగా తయారయింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ట్రాఫిక్ సిఐ నిత్య బాబు కథనం మేరకు ఇలా ఉన్నాయి చిత్తూరు నియోజకవర్గ గుడిపాల మండలం 190 రామాపురం కి చెందిన దీప్ కుమార్ సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. ఇతను శుక్రవారం ఉదయం ఉద్యోగరీత్యా తన గ్రామం నుండి తన కారులో చిత్తూరు తిరుపతి బైపాస్ రోడ్డు గుండా ప్రయాణిస్తూ గురువారం జంక్షన్ వద్ద వెళుతుండగా తిరుపతి వైపు నుండి చిత్తూరుకు ఓ కంటైనర్ అతివేగంగా వస్తుండడం ఆ కంటైనర్ కు ఎదురుగా యాదమరి వైపు నుండి తమిళనాడు రాష్ట్రం కాట్పాడికి చెందిన చంద్రన్ అనే వ్యక్తి ద్విచక్ర వాహనంలో హఠాత్తుగా రావడంతో కంటైనర్ నడుపుతున్న డ్రైవర్ కుమార్ ద్విచక్ర వాహన దారుని తప్పించబోయి క్షణంలో దురేకులు వేయగా లారీపై ఉన్న కంటైనర్ ఊడి లారీ పక్క వెళ్తున్న సాఫ్ట్వేర్ ఉద్యోగి దీప్ కారు పై పడడంతో కారు ముద్దు నుజ్జుగా అయి కారులో ప్రయాణిస్తున్న సాఫ్ట్వేర్ ఉద్యోగి దీప్ సంఘటన స్థలంలోని కారులో ఇరుక్కుని మృతి చెందారని తెలిపారు. ప్రమాదాన్ని చూసిన స్థానికులు వెంటనే కారులో నుండి దీప్ ను రచించడానికి చూడగా కారు నుజు నుజ్జు కావడంతో తమకు ఫోన్ చేయడంతో తమ సిబ్బందితో కలసి కంటైనర్ రప్పించి అతని మృతదేహాన్ని అతి కష్టం మీద వెలికి తీయడం జరిగిందన్నారు. కంటైనర్ డ్రైవర్ కుమార్ తమిళనాడు రాష్ట్రం రామనాథ పురానికి చెందిన వాడని అతని అదుపులోకి తీసుకోవడం జరిగిందని సీఐ నిత్య బాబు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాదంతో ప్రధాన చెక్పోస్ట్ వద్ద సుమారు రెండు గంటల పాటు వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించి పోవడం ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించి ట్రాఫిక్కు అంతరాయం లేకుండా చేయడం జరిగింది. అక్కడి ప్రమాద స్థలం అత్యంత భయానకంగా మారింది.

## మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయం

**- మహా శివరాత్రి ఉత్సవాలకు సర్వం సిద్ధం**

**యర్రావారి పాలెం, మేజర్‌న్యూస్:** యర్రావారి పాలెం మండలం నెరబైలు గ్రామపంచాయతీ, తలకోన లో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సర్వాంగసుందరంగా ముస్తాబవుతోంది. ఆలయ ఈవో రవీంద్ర రాజు ఆధ్వర్యంలో ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల సందర్భంగా భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో ఆలయ పరిసర ప్రాంతాల్లో ఏర్పాట్లు చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. భక్తులు సులభంగా దర్శనం పొందేందుకు ప్రత్యేక క్యూలైన్లను కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించి, జేసీబీ సహాయంతో ప్రదేశాన్ని శుభ్రపరిచారు. అదనంగా భక్తుల సౌకర్యార్థం తాగునీరు, వెలుగులు, భద్రతా ఏర్పాట్లపై కూడా అధికారులు దృష్టి సారించారు. దుకాణాలు పెట్టుకునే దుకాణదారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసి స్థలాన్ని కేటాయించారు. ఉత్సవాల రోజుల్లో రద్దీని దృష్టిలో ఉంచుకుని స్వచ్ఛంద సేవకులు, పోలీసు సిబ్బంది సహకారంతో నిర్వహణ చర్యలు చేపడుతున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, వేడుకలు భక్తులకు ఆధ్యాత్మికానందాన్ని పంచనున్నాయి. అలాగే భక్తులకు ప్రసాదాల పంపిణీ, అన్నదాన కార్యక్రమాల నిర్వహణకు ముందుగానే అనుమతులు తీసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉత్సవాల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామని ట్రాన్స్కో ఏఈ జ్యోతి ప్రసాద్ అన్నారు. శాంతి భద్రతకు భంగం కలగకుండా చర్యలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎస్ఐ విశ్వనాథ్ లోకేష్ తెలిపారు. క్యూలైన్ల ఏర్పాట్లను పరిశీలించారు.





## ఇంటర్ పరీక్షల హాల్ టికెట్లు విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** జిల్లా వ్యాప్తంగా ఈనెల 23 నుంచి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ ఫస్ట్, సెంకడ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లను ఇంటర్మీడియట్ విద్యామండలి శుక్రవారం విడుదల చేసింది. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడిటయట్ ఎడ్యుకేషన్ అధికారిక వెబ్సైట్ నుంచి విద్యార్థులు కళాశాలలకు సంబంధం లేకుండా నేరుగా హాల్టికెట్లను డౌన్లోడ్ చేసుకునే వెసులుబాటు కల్పించింది.

## కుష్టు నిర్మూలనకు కఠిన సంకల్పం

**గుడిపాల, మేజర్‌న్యూస్:** మండలంలోని తుమ్మిం ద పాల్యం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుష్టు వ్యాధి పై అవగా హన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. జిల్లా అదనపు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి మరియు జిల్లా కుష్టు నివారణ అధికారి డా. జి. వెంకట ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "కుష్టు రహిత సమాజ నిర్మాణమే మన లక్ష్యం. లెప్రసీ, మైకోబాక్టీరియం లెప్రే అనే సూక్ష్మజీవి వల్ల వ్యాపిస్తుంది. ఇది డ్రాప్లెట్ ఇన్ఫెక్షన్ ద్వారా ఒకరి నుంచి మరొకరికి సంక్రమిస్తుంది" అని తెలిపారు. శరీరంపై స్పర్శలేని రాగి రంగు మచ్చలు లేదా పొడలు కనిపించిన వెంటనే ఏఎన్ఎం లేదా వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రారంభ దశలో గుర్తిస్తే ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుందని వివరించారు. కుష్టు వ్యాధికి అవసరమైన బహుళ ఔషధ చికిత్స మందులు గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులు తమ గ్రామాలను కుష్టు వ్యాధి రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సంధ్య, ఞూమీ లు తిరు జ్ఞాన సంబంధం, కృష్ణ ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బాల సూర్యనారాయణ,హెడ్ మాస్టర్ సుజాత, రాధిక, హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్, ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు,ఉపాధ్యాయులు విద్యార్థులుఆరోగ్య సిబ్బంది, పాల్గొన్నారు.



## విద్యార్థుల ఆత్మహత్యలు దారుణం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, కార్పొరేట్ కళాశాలలో విద్యార్థుల ఆత్మహత్యలు చేసుకోవడం దారుణమని వైఎస్సాఆర్సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బి ఓబుల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నగరంలో పలు ప్రైవేటు కళాశాలలో జరుగుతున్న దారుణాలపై ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రైవేట్ కాలేజీల్లో వరుసగా విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారని దీనికి కారణాలు ఏమిటనే విషయాన్ని ప్రభుత్వం నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. మరోవైపు విద్యార్థులు పై నిబంధనలకు విరుద్ధంగా ఫీజుల దోపిడీ చూస్తూ తల్లిదండ్రులను అప్పుల పాలు చేసి పైశాచికానంధం పొందుతున్న యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సాంకేతికలో లోతైన ప్రదర్శన ప్రశంసనీయం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** నూతన ఆవిష్కరణలో సాంకేతికను అంది పుచ్చుకొని విద్యార్థులు లోతైన ప్రదర్శనపై ప్రశంసనీయమని విసి ప్రొఫెసర్ ఉమ అన్నారు. కరకం బాడి రోడ్డులోని శ్రీరామ ఇంజనీ రింగ్ కళాశాలలో నిర్వహించిన జాతీయస్థాయి సాంకేతిక సదస్సులో మహిళా వర్సిటీ విద్యార్థులు బహుమతులు సాధించారు. ఇందులో పాల్గొన్న బీటెక్ విద్యార్థినిలు చి.సిరిచందన, ఎస్.విజయ లక్ష్మి మొదటి స్థానంలో, యశస్విని బాయి, వి.మనశ్విని, కె.హర్షిత రెండవ స్థానంలో నిలిచి సూక్ష్మ ఉపగ్రహ అభివృద్ధి ప్రతిపాదన" అనే పరిశోధనా పత్రానికి బహుమతి సాధించారు. బహుమతులు అందుకున్న విద్యా ర్థినిలను వీసీ అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయస్థాయి సాంకేతిక సదస్సులో పత్ర ప్రదర్శనలో పాల్గొని లోతైన ప్రయోగ ప్రదర్శన అభినందినీయమని కొనియాడారు. ప్రొఫెసర్ వై.భవాని కుమార్, ప్రొఫెసర్ పి.మల్లిఖార్జున మార్గదర్శకత్వంలో విద్య సంస్థలో పరిశోధన నూతన ఆవిష్కరణలకు ఇచ్చే ప్రాధాన్యత ప్రతిబింబించాయన్నారు.

# స్వర్ణరథంపై కళ్యాణ వేంకటేశ్వరస్వామివారి కటాక్షం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం శ్రీనివాస మంగాపురంలో వెలసిన కళ్యాణ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా స్వాములవారు రోజుకొక వాహనంపై కొలువై భక్తులకు దర్శనం భాగ్యం కల్పిస్తున్నారు. శ్రీనివాస మంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శుక్రవారం సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథోత్సవం కన్నులపండుగగా జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారు ధగధగ మెరుస్తున్న స్వర్ణరథాన్ని అధిరోహించి భక్తులను అనుగ్రహించారు. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. శ్రీవారికి శ్రీభూదేవులు ఇరువైపుల ఉంటారు. శ్రీదేవి(లక్ష్మి) బంగారు. స్వర్ణరథం శ్రీనివాసునికి అత్యంత ప్రీతిపాత్రమైనది. ఈ స్వర్ణరథోత్సవాన్ని దర్శించడంవల్ల లక్ష్మీదేవి కరుణతో సంపదలు, భోగభాగ్యాలూ భూదేవి కరుణతో, సమస్తధాన్యాలూ, శ్రీవారికరుణతో సర్వశుభాలూ, సుఖాలూ చేకూరుతాయని విశ్వాసం. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గోపీనాథ్, సూపరింటెండెంట్ రాజ్ కుమార్, కంకణభట్టర్



బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు ముని కుమార్, ధన శేఖర్, ఆలయ అర్చకులు విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వేడుకగా హంసయాళీ వాహన సేవ





**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరునికి హంసయాళీ వాహన సేవను వేడుకగా నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం మూడవ తిరునాళ్లను నిర్వహించారు. ఆలయంలో స్వామి అమ్మ వార్లకు ప్రత్యేక పూజాభిషేకలను నిర్వహించారు. ఉత్సవ మూర్తులకు అలంకార మండపంలో అలంకరణ లు చేశారు. అర్చకులు వేదమంత్రాలతో సిద్ధం చేసిన హంస యాళీ వాహనాలపై అధిష్టింప చేసి కర్పూరహార తులు సమర్పించారు. మేళతాళాలతో మంగళవాయిద్యాల నడుమ పంచ మూర్తులతో నాలుగు మాడవీధుల్లో విహారింప చేశారు. స్వామి అమ్మ వార్లకు సర్వభూత గణాలకు అధిపతి అయిన సర్వేశ్వరుడు భూతవాహ నంపై అధిష్టించి భక్తులను కటాక్షించారు. భక్తులు స్వామి అమ్మ వార్లకు కర్పూర నీరాజ నాలు పలికారు. ఈ కార్యక్ర మంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టె సాయి, సభ్యులు, ఈఓ బాపి రెడ్డి, ఆలయ అధి కారులు సిబ్బంది పాల్గొన్నారు.



## గజ వాహనంపై సోమస్కందమూర్తి కనువిందు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శుక్రవారం రాత్రి 7 గంటలకు శ్రీ సోమస్కంధ మూర్తి గజ వాహనంపై అనుగ్రహించారు. భజనమండళ్ల కోలాటాలు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో వాహనసేవ కోలాహలంగా జరిగింది. వాహనసేవ ఆలయం నుండి మొదలై కపిలతీర్థం రోడ్, అన్నారావు సర్కిల్, వినాయక నగర్ క్వార్టర్స్, హరేరామ హరేకృష్ణ గుడి, ఎన్‌జిఓ కాలనీ, అలిపిరి బైపాస్ రోడ్ మీదుగా తిరిగి ఆలయానికి చేరుకుంది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించారు. ఆద్యంత రహితుడైన శివదేవుడు, ఐశ్వర్యసూచికమైన గజవాహనాన్ని అధిష్టించినపుడు దర్శనం చేసుకోవడం భక్తుల పుణ్యం. ఈ కార్యక్రమంలో సివిఎస్వో మురళీకృష్ణ, ఆలయ ప్రత్యేకాధికారి ఫణికుమార్ నాయుడు, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**ఓజిలి, మేజర్‌న్యూస్:** జాతీయ ఉపాధి హామీ పథకం అమలులో పారదర్శకత అత్యంత ముఖ్యమని, పనుల నిర్వహణలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా లేదా అక్రమాలకు పాల్పడినా సహించేది లేదని తిరుపతి జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ స్పష్టం చేశారు. ఓజిలి మండల కేంద్రంలో జాతీయ ఉపాధి హామీ పథకం 2024-2025ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నిర్వహించిన సామాజికతనిఖీ ప్రజావేదిక శుక్ర వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి జిల్లా డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై, మండలంలో జరిగిన వివిధ అభివృద్ధి పనుల రికార్డులను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా చేపట్టిన 847 పనులకు సంబంధించి సుమారు రూ.10,05,31,000 విలువైన వ్యయంపై ఆడిట్ నిర్వహించినట్లు వెల్లడించారు. తనిఖీల్లో వెల్లడైన లోపాలపై పీడీ కఠినంగా స్పందించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న రూ.39,498లను రికవరీ చేయాలని ఆదేశించడంతో పాటు, విధుల్లో నిర్లక్ష్యం వహించినందుకు గాను ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.81వేలుజరిమానా విధిస్తున్నట్లు తెలియజేశారు. పనుల నిర్వహణలో పారదర్శకత లేకపోతే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. అనంతరం కూలీలకు శుభవార్త చెబుతూ, ప్రభుత్వం పనిదినాలను 100 రోజుల నుండి 125రోజులకు పెంచుతోందన్నారు. ఈ కార్యక్రమంలో ఓజిలి ఎంపీడీవో నారాయణరెడ్డి, ఏపీవోలు చిన్నయ్య (ఓజిలి), ఉషారాణి (దొరవారిసత్రం), సామాజిక తనిఖీ బృందం, మండలంలోని అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.




# హనుమంత వాహనంపై కోదండ రాముడు

**వైభవంగా జరుగుతున్న కళ్యాణ వెంకన్న బ్రహ్మోత్సవాలు**

**గోవింద నామ స్మరణలతో దద్దరిల్లుతున్న మంగాపురం**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శుక్ర



వారం ఉదయం శ్రీనివాసుడు శ్రీకోదండ రాముడి అలంకారంలో హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం 8 నుండి 9 గంటల వరకు స్వామివారు నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. వాహనసేవ ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాలనడుమస్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.

**హనుమంత వాహనం భగవత్ భక్తిప్రాప్తి...** బ్రహ్మోత్సవాలలో ఆరో రోజు ఉదయం స్వామివారు కోదండ వేంకటరాముడై హనుమంతునిపై ఆసీనుడై భక్తులను అనుగ్రహించారు. శ్రీవారు త్రేతాయుగంలో శ్రీరాముడై అవతరించాడు. ఈ ఉత్సవంలో వాహనంగా హనుమంతుడిని, వాహనాన్ని అధిష్టించిన కల్యాణ వేంకటరాముడిని దర్శించడం వల్ల భోగమోక్షాలు, జ్ఞానవిజ్ఞానాలు, అభయారోగ్యాలు కలుగుతాయి. కాగా మధ్యాహ్నం 2 నుండి 3 గంటల వరకు శ్రీవారి కల్యాణ మండపంలో వసంతోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణ రథోత్సవము వైభవంగా జరుగనుంది. రాత్రి 8 నుండి 9 గంటల వరకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ రమేష్, కంకణభట్టర్ బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునికుమార్, ధనశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



**జనం కోసమే సూర్య**

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| | |
|---|---|
| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |

ఎన్.లక్ష్మినారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232

## మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణకు నిధులు మంజూరు

**– త్వరలో వేగం పుంజుకోనున్న రోడ్డు విస్తరణ పనులు**



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలో చేపట్టనున్న రోడ్డు విస్తరణ పనులకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు అమలు కోసం రూ.7.41 కోట్ల అదనపు నిధులను విడుదల చేస్తూ పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. ఈ మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. చిత్తూరు జిల్లా కలెక్టర్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనల ఆధారంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారిక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కుప్పం పట్టణంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రధాన రహదారులను విస్తరించేందుకు భూసేకరణ అవసరమని అధికారులు నివేదించగా ప్రభుత్వం స్పందించిందని 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌లో అదనపు నిధులుగా రూ.7,41,09,000 విడుదల చేస్తూ ప్రభుత్వ ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసినట్లు కుప్పం కమిషనర్ శ్రీనివాసరావు తెలిపారు. ట్రెజరీ నియంత్రణ నిబంధనలకు సడలింపు ఇస్తూ ఈ నిధులను విడుదల చేయడం విశేషం. ఈ నిధులను భూసేకరణ ప్రక్రియకు వినియోగించి, తదుపరి రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌తో పాటు కుప్పం మున్సిపల్ కమిషనర్ అవసరమైన చర్యలు చేపట్టాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేయడం జరిగిందన్నారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జెడ్పీ సీఈఓ శ్రీధర్ రెడ్డి



**ఓజిలి,మేజర్ న్యూస్:** నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ఎల్. శ్రీధర్ రెడ్డి శుక్రవారం ఓజిలి మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల్లో భాగంగా కార్యాలయంలోని పలు విభాగాలను ఆయన నిశితంగా పరిశీలించారు. తనిఖీలో భాగంగా సీఈఓ కార్యాలయానికి సంబంధించిన అటెండెన్స్ రిజిస్టర్, క్యాష్ బుక్, మరియు అభివృద్ధి పనులకు సంబంధించిన ఫైళ్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకార్యాలయ సిబ్బంది సకాలంలో విధులకు హాజరుకావాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.కార్యాలయ రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెంటనే క్లియర్ చేయాలని సూచించారు. అభివృద్ధి పనులు: మండల పరిధిలో జరుగుతున్న పరిపాలనా వ్యవహారాలు మరియు సంక్షేమ పథకాల అమలు తీరుపై అధికారులతో చర్చించారు. ఆయన వెంట ఎంపీడీవో నారాయణరెడ్డి, మండల విద్యాశాఖ అధికారిణి శైలజా, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ప్రసాదం పోటుకు అవసరమైన సామగ్రి విరాళం



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు మురళి కృష్ణ స్వీట్స్, నెల్లూరు వారు శ్రీకాళహస్తి దేవస్థానం ప్రసాదం పోటుకు అవసరమైన లడ్డూ ట్రేలను , ఉచిత ప్రసాదంకు అండాలను ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టెసాయి ప్రసాద్, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి టి బాపిరెడ్డి లకు విరాళంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టెసాయి ప్రసాద్, దేవస్థానం కార్యనిర్వాహణాధికారి టి బాపిరెడ్డి, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు నాగభూషణం, లడ్డు పోటు ఇన్చార్జి హరిబాబు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణకు ప్రభుత్వం నిధులు మంజూరు

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు విస్తరణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.టౌన్ బ్యాంక్ సర్కిల్ నుండి రైల్వే గేటు వరకు రోడ్డు విస్తరణతో పాటు కొత్తపేటలో కూడా రోడ్డు విస్తరణకు ఇది వరకే గుర్తించారు.కుప్పం మున్సిపాలిటీలో రోడ్డు విస్తరణ ప్రాజెక్ట్ కోసం 7,41,09,000 కోట్లు రూపాయల నిధులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. మొదటగా ప్రధాన రహదారులు రోడ్డు విస్తరణ చేపట్టనున్నట్లు సమాచారం. త్వరలో పనులు ప్రారంభం కానున్నట్లు తెలిసింది.



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

FINANCE (FMU GTS&T.MA&UD.CRDA) DEPARTMENT

ORDER:

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

VINAY CHAND KADAREVU
SECRETARY TO GOVERNMENT (EXPR)

//FORWARDED BY ORDER//

SECTION OFFICER

## ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**-ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి**



**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ టి యు రాష్ట్ర శాఖ సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టో హామీలు అమలు చేయాలని కోరుతూ దశల వారి ఉద్యమంలో భాగంగా చిత్తూరు పట్టణం గాంధీ విగ్రహం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు చిత్తూరు జిల్లా లోని అన్ని మండలాల నుండి ఉపాధ్యాయులు, మహిళా ఉపాధ్యాయులు, ఎస్ టి యు సంఘ నాయకులు సుమారు 500 మంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్టీయూ చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ ఇలియాజ్ లు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 12 వ పి ఆర్ సి కమిషన్ కు చైర్ పర్సన్ ను నియమించాలని, పి ఆర్ సి ఆలస్యమైతే 30 శాతం తగ్గకుండా మధ్యంతర భృతి ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ టి యు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి పురుషోత్తం, రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరాజుల రెడ్డి లో మాట్లాడుతూ సి పి ఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, సుమారు 35 వేల కోట్ల రూపాయల బకాయిలను దశలవారీగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సీనియర్ నాయకులు గంటా మోహన్ మాట్లాడుతూ 2003 డి ఎస్ సి లకు కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన మెమో నెంబర్ 57 వర్తింపజేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, రిటైర్ అయిన ఉద్యోగులకు గత 15 నెలలుగా గ్రాట్యుటీ, సరెండర్ లీవ్ బకాయిలు, పి ఎఫ్, ఏ పి జి ఎల్ ఐ బకాయిలు వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేయకపోతే ఫిబ్రవరి 25వ తేదీ చలో విజయవాడ చేపట్టనున్నామని తెలిపారు. అనంతరం కలెక్టర్ రేట్ లో మోహన్ కుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యూ రాష్ట్ర కార్యదర్శి యువరాజు జిల్లా ఆర్థిక కార్యదర్శి పురుషోత్తం సంఘ నాయకులు, పీతాంబర రాజు చంద్రశేఖర్, నాగభూషణం, గిరిబాబు, అమర్, రమేష్ రెడ్డి, కుబేర్ నాయుడు, పరంధామ, లక్ష్మీ నారాయణ, సుబ్రహ్మణ్యం పిళ్ళై, చంద్రన్, మధుబాబు, కిషోర్ కుమార్ మహిళా కన్వీనర్లు రాధాకుమారి, ప్రమీల కుమారి, వేదవతి పెద్ద ఎత్తున ఎస్టియు సంఘ నాయకులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలు చట్టారీత్యా నేరం, జరిగితే చట్టపరమైన చర్యలు

**– శ్రీకాళహస్తి సిడిపిఓ శాంతి దుర్గ**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి మునిసిపల్ కార్యాలయంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాశివ రాత్రి ఉత్సవాలలో భాగంగా బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి సిడిపిఓ బి.శాంతిదుర్గ మాట్లాడుతూ బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ మంజరి మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలనకు టోల్ ఫ్రీ నెంబర్ 1098 కు ఫోన్ చేసి బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు. మన దేశానికి స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు పూర్తయినప్పటికీ ఇంకా బాలవివాహాలు జరగడం చాలా బాధాకరమని బాల్యవివాహాల వల్ల అమ్మాయి, అబ్బాయి జీవితాలు నాశనం అవుతున్నాయని, సచివాలయాలు పరిధిలో మహిళా పోలీసులు, పంచాయతీ సెక్రటరీలు, ఏఎన్ఎంలు, ఐసిడిఎస్ సిబ్బంది బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలు గురించి తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించాలని తెలిపారు. మెడికల్ ఆఫీసర్స్ మాట్లాడుతూ 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకి వివాహం చేస్తే పెళ్లి కుమారునికి వారి తల్లిదండ్రులకు పెళ్లిలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేసింది. మైనర్ బాలికను వివాహం చేసుకొని తనతో సంసారం చేసిన భర్తకు ఫోక్స్ చట్టం కింద పది సంవత్సరాలు జైలు శిక్ష కూడా విధించడం జరుగుతుందని తెలిపారు. ఎస్ఐ గారు మాట్లాడుతూ చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలు చదువుకునే వయసులోనే వివాహం చేసి చిన్నారుల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. పట్టణంలో పలు ప్రాంతాల్లో తమ అంగన్వాడీ సిబ్బందితో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి బాల్య వివాహాలు జరగకుండా నిఘా దృష్టి ఏర్పాటు చేశామని, ఈ మహాశివరాత్రి కళ్యాణోత్సవం సందర్భంగా వివాహాలు చేసుకోదల్చిన నూతన వధూవరులు వారికి సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను తమ వద్దకు తీసుకునివచ్చి నమోదు చేసుకుని అనుమతి పొందవలసిందిగా ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను కోరారు.. ఈ అవగాహన సదస్సు నందు వీఆర్ అనిల్, ఎంపీడీఓ పెంచల శ్యాం, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ కృష్ణ మంజరి,శ్రీకాళహస్తి 2 టౌన్ SI గౌతమీ, సిఐ , మెడికల్ ఆఫీసర్లు శివారెడ్డి, రూపేష్, మెప్మా కోఆర్డినేటర్, ప్రగతి సంస్థ కోటయ్య తదితరులు పాల్గొన్నారు.




## మామిడి పూత, పిందె దశ లోనే రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**– జిల్లా సూక్ష్మసేద్య ప్రాజెక్ట్ రమణ**

**యాదమరి, మేజర్ న్యూస్:** మామిడి తోటల్లో అధిక దిగుబడి సాధించాలంటే పూత పిందె దశలోనే రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్త డాక్టర్ శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం మండలం ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మామిడి రైతులకు మామిడి సస్యరక్షణ చర్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడిలో పూత, పిందె దశలో చేపట్టవలసిన సస్య రక్షణ చర్యలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా సూక్ష్మ సేద్య ప్రాజెక్ట్ డైరెక్టర్ పివి రమణ మామిడి తోట లో పూత పిందె దశ లో సస్యరక్షణ చర్యల గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1.మామిడి లో పూత కాలం మొదలవుతున్న క్రమంలో పూత మొగ్గ దశలో ఆశించే ప్రధాన చీడ , పీడలు, వాటి నివారణ చర్యల పై అవగాహన కల్పించారు. 2.పూ మొగ్గ దశ లో మొదటి దఫా క్లోరో పైరిఫోస్ 1.6 మి.లి, మాంకోజెబ్ 2గ్రా /లీ నీటికి కలిపి పిచికారి చేయాలి. 3. పచ్చి పూత దశ లో బ్యుప్రో ఫెజిన్ 1.5 మి లీ ం హెక్సా కో నజోల్ 2 మి లీ ం అజాడిరాక్టిన్ 2 మి లీ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. 4.తెల్ల పూత దశలో ఎలాంటి మందులు స్ప్రే చేయరాదు. 5.నల్ల పూత దశలో బ్యూప్రో ఫెజిన్ ం అసిఫేట్ 1గ్రా /లీ ం థయోఫినేట్ మిథైల్ 1గ్రా /లీ నీటికి కలిపి పిచికారి చేయాలి. 6.కాయలు వృద్ధి చెందే దశ లో నిమ్మ కాయ సైజ్ ఉన్నపుడు కాయలకు కవర్లు కట్టడం వలన నాణ్యమైన కాయలు పొంది మంచి ధర పొందే అవకాశం ఉందని సూచించారు. మామిడి లో పూత నుండి కాయ కోత వరకు తీసుకోవలసిన సస్య రక్షణ కరపత్రాలను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్ పర్సన్ చిత్ర నాయుడు, బంగారు పాళ్యం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి సతీష్,ఎంపీడీవో పెంచల వీరేంద్ర, ఉద్యాన శాఖ అధికారి లక్ష్మి ప్రసన్న, అగ్రికల్ అసిస్టెంట్ ప్రియా, పూజ, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి, అమరనాథ్ నాయుడు, రైతు సంఘం నాయకులు వేణుగోపాల్ నాయుడు, మండల బీసీ సెల్ అధ్యక్షులు తుమ్మల గోపి గౌడ్,ఉద్యాన సహాయ సంచాలకులు పల్లవి, రైతులకు కేశవులు, రామయ్య, చిన్నబ్బారెడ్డి, మండల మామిడి రైతులు , రైతు సేవ కేంద్ర సిబ్బంది, పాల్గొన్నారు.





## శ్రీ సిటీ సెజ్‌లో- కంపెనీ కార్మికులకు ఈ.ఎస్ఐ. వైద్య శిబిరం

**సత్యవేడు మేజర్‌న్యూస్:** ఈ. ఎస్. ఐ. అందిస్తున్న వైద్యసేవలను కార్మికులు ఉపయోగించుకోవాలని సూళ్లూరుపేట ఈ. ఎస్. ఐ. వైద్యశాల ఇంచార్జి సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్. జి. పద్మజ పేర్కొన్నారు. తిరుపతి జిల్లా, శ్రీ సిటీ సెజ్ పరిధిలో శుక్రవారం "హీరో కంపెనీ"లో పనిచేసే కార్మికులు, సిబ్బంది కోసం సూళ్లూరుపేట ఈ. ఎస్. ఐ. డయాగ్నోస్టిక్ సెంటర్ ఇంచార్జి డాక్టర్. జి. పద్మజ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ సందర్బంగా 300మందికి కార్మికులకు డాక్టర్లు వైద్య సేవలు అందించి బి. పి., షుగర్,ఈ. సి. జి పరీక్షలు నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో.. స్పెషలిస్ట్ డాక్టర్లు కె.రామకృష్ణ, జి.ప్రేమ్ చంద్, ఎన్.లీలా కుమారి,జి. ఉమా మహేశ్వర రావు ,ఎస్.కిషోర్, హర్ష వర్ధన్,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ కు అంతరాయం

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** శిరసనంబేడులోని 33/11కేవీ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల నిమిత్తం శనివారం ఉదయం 9:00 గంటల నుండి మద్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడీ వరప్రసాద్ రెడ్డి, ఏఈ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. చావాలి, చెంబడి పాలెం, శిరసనంబేడు, సీయన్ పేట, బంగార్మపేట, మోదుగులపాలెం, ఊడిపూడి, రోశనూరు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు, ప్రజలు విద్యుత్ శాఖ సిబ్బంది కి సహకరించగలరని కోరారు.

## సత్యవేడు ప్రభుత్వ ఆస్పత్రిలో సొంత నిధులతో ఏసీల ఏర్పాటు

**– కూరపాటి శంకర్ రెడ్డి**



**సత్యవేడు మేజర్ న్యూస్:** సత్యవేడు ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాలకు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి మూడు ఏసీలు, రెండు ఇన్వర్టర్ లు వితరణ చేశారు. వీటిని ఆస్పత్రి కార్యాలయంలో ఒకటి, రక్త పరిశోధన నిలయంలో ఒకటి, బ్లడ్ బ్యాంకులో మరొకటి బిగించారు. దీనిపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.కూరపాటి శంకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలకు ఏదైనా అత్యవసరం అయితే తన సొంత ఖర్చులతో నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులు సమకూరుస్తానని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను తొలగించిన తహశీల్దార్

**రేణిగుంట మేజర్ న్యూస్:** 1992 సం॥లో సర్వే నెం.724లో 2.1/2 సెంటు లెక్కన 62 మందికి ఇంటి పట్టాలు మంజూరూ చేసిన స్థలంలో కబ్జాకు పాల్పడ్డారని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, రేణిగుంట తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డికి ఫిర్యాదు చేసిన రేణిగుంట కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు. ఫిర్యాదు తాసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి పరిశీలించి వారికి సంబంధించినది అని శుక్రవారం జెసిబి సహాయంతో అక్రమ కట్టడాలు తొలగించి కబ్జాకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## టిడ్కో రుణ సదుపాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి

**– నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ ఫజులుల్లా**

**నాయుడుపేట,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ సొంత ఇల్లు అందించాలనే లక్ష్యంతో నిర్మించిన టిడ్కో గృహాల లబ్ధిదారులు, ప్రభుత్వం కల్పిస్తున్న 'ఈజీ ఫైనాన్స్' రుణ సదుపాయాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లాపిలుపునిచ్చారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'పేదలందరికీ సొంత ఇల్లు' పథకంలో భాగంగా, నాయుడుపేట బిరదవాడ టిడ్కో గృహ సముదాయ లబ్ధిదారులకు ఊరట లభించింది. 365 మరియు 430 చదరపు అడుగుల కేటగిరీలకు చెందిన గృహ లబ్ధిదారులకు 'ఈజీ ఫైనాన్స్' ద్వారా రుణ సదుపాయం కల్పించేందుకు ప్రత్యేక నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవనంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లామాట్లాడుతూ, టిడ్కో గృహాలు పొందిన పేదలు ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఉండేందుకే ఈ ఈజీ ఫైనాన్స్ సదుపాయాన్ని ప్రభుత్వం కల్పిస్తోందని తెలిపారు. 365 మరియు 430 చదరపు అడుగుల గృహాల లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన కోరారు.ఇదివరకే



రుణాలు పొందిన లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా తమ పరిధిలోని వార్డు సచివాలయాల్లో ఉన్న టౌన్ ప్లానింగ్ సెక్రటేరియట్ ను సంప్రదించి, వెంటనే రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కమిషనర్ స్పష్టం చేశారు. తిరిగి చెల్లింపు బాధ్యత: రుణాలు పొందిన వారు తమ బాధ్యతగా వాయిదాలను సక్రమంగా తిరిగి చెల్లించాలని, తద్వారా వ్యవస్థ పట్ల నమ్మకాన్ని కాపాడాలని సూచించారు. ఈ నమోదు కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి ముషీర్ అహ్మద్, సి.ఎం.ఎం సురేంద్ర, కమ్యూనిటీ ఆఫీసర్లు ,నారాయణమ్మ, చెంచులత, ఈజీ ఫైనాన్స్ ప్రతినిధులు, మెప్మా ఆర్.పి.లు పాల్గొన్నారు.

## ఏఐసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి మీద అనుచిత వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**– తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలగురవం బాబు**

**సూళ్లూరుపేట మేజర్, న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి మీద ఎన్నారై పంచ్ ప్రభాకర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తిరుపతి జిల్లా




కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల గురవం బాబు తెలియజేశారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన పంచ ప్రభాకర్ పై కేసు నమోదు చేయాలని సూళ్లూరుపేట ఎస్సై బ్రహ్మనాయుడుకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. అనంతరం బాల గురవం బాబు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షురాలు, మహిళపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రభాకర్ కి తల్లి, చెల్లి ఉన్నప్పటికీ సాటి మహిళపై ఇటువంటి వాక్యాలను చేయడం సరైన పద్ధతి కాదని, సోషల్ మాధ్యమాలలో ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేసే వాళ్ళపై ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇతర దేశాలలో ఉండి మాట్లాడడం కాదని, నీకు ధైర్యం ఉంటే భారతదేశానికి వచ్చి మాట్లాడితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల అందరూ తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు . ఫిర్యాదులో పంచ్ ప్రభాకర్ సోషల్ మీడియా ఖాతాలను రద్దు చేయాలని తెలిపారు. ఈయన వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి గండవరం రమేష్ రెడ్డి, జిల్లా కార్మిక కర్షక కాంగ్రెస్ చైర్మన్ బాల గురవం చిరంజీవి, జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ షేక్ రాజిక్ 'పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి వందకు వంద మార్కులు సాధించాలి

**– జనసేన జీడి నెల్లూరు ఇన్చార్జి పొన్న యుగంధర్**

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** పదవ తరగతి విద్యార్థులు పరీక్షల భయాన్ని వీడి బాగా పరీక్షలు రాసి మంచి మార్కులు సాధించాలని ఏపీ మాల వెల్ఫేర్ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ జీడి నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ పొన్న యుగంధర్ అన్నారు ఎస్ఆర్ పురం మండలం పుల్లూరు జడ్పీ హైస్కూల్లో శుక్రవారం పదో తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు కాపీ కొట్టకుండా పక్కచూపు చూడకుండా ప్రతి ఒక్కరు ప్రతి సబ్జెక్టులో వంద మార్కులు సాధించే విధంగా విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన తెలిపారు ఈ సందర్భంగా పుల్లూరు జడ్పీ హైస్కూల్లోని 37 మంది విద్యార్థులకు పెన్ను ప్యాడ్ బహుమతిగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పుల్లూరు సర్పంచు భవ్య పవన్ మండల పార్టీ అధ్యక్షుడు కే చిరంజీవి ఉపాధ్యక్షుడు చార్లెస్ ,రాజేష్, రాఘవ ,సుబ్బలక్ష్మి, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




## నాయుడుపేటలో రేపు విద్యుత్ అంతరాయం

**– ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు కరెంట్ కట్**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** నాయుడుపేట విద్యుత్ సబ్ డివిజన్ పరిధిలోని పలు సబ్ స్టేషన్లలో అత్యవసర మరమ్మత్తుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ శాఖ పట్టణ ఏఈ ఎన్. శివశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. నాయుడుపేట పట్టణం సబ్ స్టేషన్, తుమ్మూరు సబ్ స్టేషన్, జువ్వలపాలెం సబ్టేషన్ లలో నాయుడుపేట పట్టణం, పరిసర ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.వినియోగదారులు, ప్రజలు విద్యుత్ శాఖ సిబ్బంది కి సహకరించగలరని కోరారు.సబ్ స్టేషన్లలో నిర్వహణ, మరమ్మత్తు పనులు సజావుగా సాగడానికి వినియోగదారులు, ప్రజలు విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఏఈ శివశంకర్ కోరారు. పనులు పూర్తయిన వెంటనే సరఫరాను పునరుద్ధరిస్తామని ఆయన పేర్కొన్నారు.

## సురుటుపల్లిలో రేపు శని మహాప్రదోష పూజలు

**శివరాత్రి సందర్భంగా రథోత్సవం.**

సత్యవేడు మేజర్ న్యూస్:నాగలాపురం మండలం సురుటుపల్లిలోని ప్రదోష క్షేత్రమైన శ్రీపల్లి కొండేశ్వర స్వామి ఆలయంలో శనివారం నందీశ్వరునికి శని మహాప్రదోష పూజలు జరగనున్నట్లు చైర్మన్ పద్మనాభ రాజు, ఈవో లతా తెలిపారు.ఈ ప్రదోష పూజకు శ్రీసిటీ




ఎండీ రవీంద్ర సన్నారెడ్డి ఉభయదారుగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. భక్తులు ప్రదోష పూజకు కావలసిన పూజా సామాగ్రిని వితరణగా అందించవచ్చున్నారు. ప్రదోష అభిషేక పూజలో పాల్గొను భక్తులు రూ.500 చెల్లించి టిక్కెట్ పొందాలన్నారు. ఆలయంలో తొలిసారిగా రథోత్సవం కార్యక్రమం వైభవంగా నిర్వహించనున్నట్లు పద్మనాభ రాజు తెలిపారు.ఇందుకు కావలసిన అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## 108 సిబ్బందికి జీతాలు పెంచినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు

**బైరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** ఏపీ 108అంబులెన్స్ సర్వీస్‌లో ఉద్యోగులుగా పనిచేస్తున్న ఈయంటి, పైలెట్‌లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అప్పటికే ఉన్న ఉద్యోగి యొక్క జీతంకు అదనంగా ఉద్యోగికి నెలకు రూ.2000 పెంచడంతో బాటు, 5సం, 10సం సర్వీస్ పూర్తి చేసు కొన్న ఉద్యోగులకు ఆటోమేటిక్ స్లాబ్ అప్గ్రేడేషన్ చేయవలెనని నిర్ణయించడం



ద్వారా వారికి మరింత ఆర్థిక వెసులుబాటును అందించారు. 108 అంబులెన్స్ ఉద్యోగులకు అందించిన ఆర్థిక పెంపుదలను బైరెడ్డిపల్లి ఈ.యం.టి, పైలెట్లు పావని, గంగాదర్ హర్షిస్తు న్నారు. ఈ నెల నుండి స్లాబ్ అప్గ్రేడ్ చేసిన జీతాలు చేతికి అందడం ఉద్యోగులు అందరూ "థాంక్‌యు సీఎం సార్", "థాంక్‌యు భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్" అనే పాంప్లేట్ లను విధులు నిర్వహించే వాహనం ముందు ప్రదర్శిస్తూ వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## పాండురంగేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలించిన డీఎస్పీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండలం పంట్రంగం గ్రామంలోని వెలసి ఉన్న కామాక్షి



సమేత శ్రీ పాండురంగేశ్వర స్వామి ఆలయాన్ని శు క్రవారం నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు పరిశీ లించారు. ఆలయంలోని జరుగుతున్న పనులను పరిశీలించారు. దైవదర్శనానికి జనాలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పక్కాగా ఏర్పాటు చేయాలని ఆలయ చైర్మన్ దువ్వూరు మధుసూదన్ రెడ్డికి, ఎండోమెంట్ అధికారులకు సూచించారు. డిఎస్పీ మాట్లాడుతూ మహాశివరాత్రి ఉత్సవాల్లో మండలంలోని పంట్రంగం కామాక్షి సమేత పాండు రంగజేశ్వర స్వామి ఆలయంలోని గానీ, ప్రాంగణం సమీపంలో గాని ఎలాంటి ఆకా తాయి పనులకు చోటు లేకుండా ప్రత్యేకనిఘ ఉంచుతామన్నారు. బాలయ్య చైర్మన్, టిడిపి కన్వీనర్ దువ్వూరు మధుసూదన్ రెడ్డి, వాకాడు ఎస్ఐ నిఖిల్‌బాబు, ఎండోమెంట్‌అధికారి పెంచల వరప్రసాద్, కుంచవిజయరత్నం, సిబ్బంది ఉన్నారు.

## రొయ్యల సాగుతో పక్కన పంటలకు నష్టం

**వాకాడు, మేజర్‌న్యూస్:** పంటపొలాల మధ్యలో రొయ్యలుగుంటలో వలన వచ్చే వ్యర్ధపదార్థాల నీరు ద్వారా చేతికొచ్చిన పంటలు వైరస్ సోకి నష్టపోతున్నామని రైతులు ఆవేదన బాధ వ్యక్తం చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన మండల తహసిల్దార్ కార్యాల యం ఆవరణంలో దుగరాజపట్నం గ్రామ కాపురస్తుడు వెంకయ్య ఆధ్వర్యంలో పంట



పొలాల రైతులు ఆందోళన చేపట్టారు. రైతులు మాట్లాడుతూ రొయ్యలు గుంట సాగుతో నష్టపోతున్నామని పలుమార్లు అధికారులకు, తాసిల్దారుకు తెలియజేసిన ఫిర్యాదు చేసిన పట్టించుకున్న దాఖలు లేవన్నారు, రొయ్యలు గుంటలు ద్వారా వ్యర్థపదార్థాల నీరు, ఉప్పునీరు పంట పొలాలకి సోకి వైరస్ వస్తుందన్న చెప్పిన అధికారులు పట్టించుకోవడం లేదని వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## ప్రశాంతంగా ఫ్రీ ఫైనల్ పరీక్షలు

**పాకాల, మేజర్‌న్యూస్:** పదవ తరగతి వారికి ప్రస్తుతం నిర్వహిస్తున్న ఫ్రీ ఫైనల్ పరీక్షలు



మండలంలో అన్ని యాజమాన్యాల పాఠశాలల్లో ప్రశాంతంగా నిర్వహిస్తున్నా మని పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి అన్నారు. ఆయన శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామల చెరువు నందు నిర్వహిస్తున్న భౌతిక శాస్త్ర పరీక్షను పర్యేక్షించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్షలు కోసం ఇన్విజిలేటర్ లను ఆన్లైన్ విధానం ద్వారా నియమించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏఏ సెంటర్ ఎంత మంది ఉపాధ్యాయులు అవసరం ఉందో అంత మంది టీచర్స్ ను ఆన్లైన్ పెట్టడం జరుగుతుందన్నారు. ఏ ఉపాధ్యాయుడికి అయితే ఎక్సామ్ డ్యూటీ ఎవ రో ఆ టీచర్‌కి వారి వ్యక్తిగత ఫోన్‌కు లీప్‌యాప్‌లోకి వస్తుందన్నారు. కావున ఉపాధ్యాయులు చదువులో వెనక బడిన విద్యార్థుల పట్ల శ్రద్ధ పెట్టి 100 శాతం పాస్‌అయేటట్లు చూడాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమతమ్మ, ఉపాధ్యాయులు లక్ష్మి, హేమలత, మధుసుధన్, సి.ఆర్.పి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## వాటర్ బాటిల్స్, టాబ్లెట్స్ విరాళం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా శ్రీకాళహస్తి కెమిస్ట్రీ ఆండ్ డ్రగ్గిస్ట్ అసోషియేషన్, ఆర్య వైశ్య సంగం తరపున మెడిసిన్, వాటర్ బాటల్స్ ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాతృ మూర్తి బృందమ్మ, సతీమణి బొజ్జల రీషిత రెడ్డి వారి చేతుల మీదుగా ఆలయ ఆవరణలో ఆలయ డిప్యూటీ ఇఒ ఎన్ఆర్ కృష్ణా రెడ్డికి అందించడం జరిగింది.



## ఘనంగా యల్లంపాటి కోటేశ్వరబాబు జన్మదిన వేడుకలు

### అన్నదానం, చీరలు పంపిణీ



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తూ, పేదల కళ్లలో ఆనందాన్ని వెతుక్కునే ఆంధ్రశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ సంఘ సేవకుడు యల్లంపాటి కోటేశ్వరబాబు జన్మదినం వేడుకలు గురువారం శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో పండుగ వాతా వరణంలో జరిగాయి. మంచికి మారుపేరుగా నిలిచే ఆయన పుట్టినరోజును పురస్కరించుకుని వేలాది మంది అభిమానులు, స్నేహితులు స్వచ్ఛందంగా పాల్గొని ఆయనపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. యల్లంపాటి కోటేశ్వరబాబు తన పుట్టినరోజు వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. తొలుత తనకు జన్మనిచ్చిన తల్లి వీరమ్మ పాదాలకు నమస్కరించి, శాలువాతో సన్మానించి ఆమె ఆశీస్సులు తీసుకున్నారు. మాతృదేవోభవ అనే సూక్తిని నిజం చేస్తూ ఆయన చేసిన ఈ పని అక్కడి వారిని ఎంతగానో ఆకట్టుకుంది. వేడుకల కంటే సేవకే ప్రాధాన్యత ఇస్తూ జిల్లావ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించారు. వెంకటగిరి పాత బస్టాండు వద్ద 1,000 మందికి, ఓటేరు కాలువ వద్ద 500 మందికి, జలవినాయక స్వామి ఆలయం వద్ద 200 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ అన్ని చోట్ల అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈశ్వరయ్య కాలనీలో 50 మంది గిరిజన మహిళలకు చీరలు పంపిణీ చేశారు. శ్రీకాళహస్తి మండలం అల్లిమడుగు పాఠశాలలో 65 మంది విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు. శ్రీకాళహస్తి పట్టణం వెలంపాళెంలో టీడీపీ సీనియర్ నేత లక్కమనేని మధుబాబు, మాజీ కౌన్సిలర్ రవీంద్రబాబు నేతృత్వంలో వేల మంది అభిమానుల మధ్య క్రేన్‌తో భారీ గజమాల వేసి కోటేశ్వరబాబును సన్మానించారు. పూర్వ విద్యార్థి పురుషోత్తం ఆధ్వర్యంలో 42 కిలోల భారీ కేక్‌ను కట్ చేశారు. తొట్టంబేడు మండలం కల్లిపూడి గ్రామంలోనీ కొప్పల నవీన్ ఆధ్వర్యంలో గ్రామంలో గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామస్థుల మధ్య ఘనంగా వేడుకలు జరుపుకునీ అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బీపీ అగ్రహారం, వీఎంపల్లి ఫ్లైఓవర్, తెలుగుగంగ కాలనీ, ఎన్టీఆర్ నగర్, లంక మిట్ట, దేవరమిట్ట, ఓటేరు కాలువ ప్రాంతాల్లో నవీన్ , కేశవ, పవన్ , బాలు ఆధ్వర్యంలో యువత భారీ ఎత్తున కేకులు కట్ చేసి బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. యల్లంపాటి కోటేశ్వరబాబుకు రాజకీయ, సినీ రంగ ప్రముఖుల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళిమోహన్, కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, అలాగే బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డి, టిడిపి పట్టణ అధ్యక్షులు విజయకుమార్, మహిళా అధ్యక్షురాలు ఆలం సుమతి, కుమారి, ఉమేష్ రావు, మిన్నల్ రవి, షాకిరాలి,మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్, వినయ్, బాలాజీ రెడ్డి, ఖాదర్, పలువురు కూటమి నేతలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## గంగమ్మగుడిలో అన్నదాన కార్యక్రమం- చైర్మన్ మురుగన్

**పలమనేరు, మేజర్‌న్యూస్:**



గంటవూరులో ఉన్న ప్రసిద్ధిగాంచిన తిరుపతి గంగమ్మ దేవస్థానంలో శుక్రవారం రాత్రి 8 గంటలకు గంగమ్మ గుడి చైర్మన్ ఆర్ మురుగన్ ఆధ్వర్యంలో బిసి కాలనీలో ఉన్న పేద ప్రజలకు సుమారు 1000 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్ ఆర్ మురుగన్ మాట్లాడుతూ ప్రతి మంగళవారం, శు క్రవారం రోజులలో గంగమ్మ దేవస్థానంలో గంగమ్మ తల్లికి ప్రత్యేక అలంకరణతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా ప్రతి పౌర్ణమి రోజు కూడా ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించబడును. వేలాదిగా తరలివచ్చిన భక్తులు గంగమ్మ తల్లిని దర్శించుకుని అనంతరం ప్రక్కనే ఉన్న మారెమ్మ తల్లిని కూడా దర్శించుకోవడం జరుగుతుంది. ఇక్కడ దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించడం జరుగుతుందన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కరించండి... మాజీ ఏఎంసి చైర్మన్ ప్రహ్లాద



**పలమనేరు, మేజర్‌న్యూస్:**

పట్టణంలోని వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో శు క్రవారం విలేకరుల సమావేశాన్ని వైయస్సార్సీపి మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రహల్లాద, మాజీ గంగమ్మ గుడి చైర్మన్ నరేష్, మాజీ సింగల్ విండో చైర్మన్ రఘునాథ్, మాజీ కౌన్సిలర్ సుందరిష్, తదితర నాయకులు మాట్లాడుతూ పలమనేరు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సాధించి ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలే తప్ప ఒకరినొకరు విమర్శించుకోవడం తగదన్నారు. ఈ విమర్శించే సమయాన్ని అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. మీ ప్రభుత్వంలో ఎంత అభివృద్ధి చేశారో మా ప్రభుత్వంలో ఎంత అభివృద్ధి జరిగిందో ప్రజలకు తెలియజేయాలన్నారు. ఇలా రెండు పార్టీలు అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. ఒకరినొకరు విమర్శించుకుంటే ఏమి ఉండదన్నారు. రాబోయే ఎన్నికల్లో అందరూ దృష్టి సాధించాలన్నారు. బ్యానర్స్ కడితే కూడా కేసులు పెడతారన్నారు. ఇసుక మట్టి మాఫియా ఆగడాలు మితిమీరి పోయాయ న్నారు. చంద్రబాబు లాగా డైవర్షన్ పాలిటిక్స్ చేయకూడదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని తెలిపారు. ఎవరు అభివృద్ధి చేశారు వారికి ప్రజలు పట్టం కడతారన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ కన్వీనర్ బాలాజీ నాయుడు, టౌన్ కన్వీనర్ హేమంత్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ నాగరాజ్, మాజీ సింగల్ విండో చైర్మన్ రఘునాథ్, మాజీ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, సర్పంచ్ గిరి రాజారెడ్డి, కౌన్సిలర్ మండి సుధా, ప్రసాద్ రెడ్డి, ముజ్జు,షరీఫ్, శ్యామ్,మహేష్, బద్రి, సతీష్ ,లా తోపాటు తదితరులు పాల్గొన్నారు.